# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 1, డిసెంబర్ 2024 | 16 పేజీలు


## వ్యవసాయాన్ని పండగలా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం



8లో.. రైతు పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, కలెక్టర్

# స్థానిక సమరానికి.. సమాయత్తం

సమగ్ర సర్వేతో మారనున్న రిజర్వేషన్లు

2025 జనవరిలో ఎన్నికలు జరిగే అవకాశం

పల్లె పోరులో ఆదిపత్యం నిలుపుకునేందుకు రాజకీయ పక్షాల హడావుడి

నియోజకవర్గాలకు ప్రత్యేక నిధులు కేటాయింపు

ప్రభాతవార్త, పెద్దపల్లి: ఈ ఏడాది జనవరి 31న సర్పంచుల పదవీ కాలము ముగిసింది. ఫిబ్రవరి 1 నుండి ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభించారు. పది మాసాలుగా గ్రామపంచాయతీలు ప్రత్యేక అధికారుల పాలనలో నడుస్తున్నాయి. నిధులు లేక సమస్యలు తిష్ట వేస్తున్నాయి. గ్రామాల్లో సమస్యలు పరిష్కారం కాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేక అధికారులు గ్రామాల్లో సమస్యల పరిష్కారంపై దృష్టి సారించినప్పటికీ నిధుల కొరత కారణంగా సమస్యలు పరిష్కరించలేకపోతున్నారు. దీంతో గ్రామాల్లో ప్రజల నుండి వ్యతిరేకత వస్తుంది. వాస్తవంగా ఈ సంవత్సరం అక్టోబర్, నవంబర్ మాసాల్లో గ్రామ పంచాయతీల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వము ముందుగా భావించింది. బిసి కులగణలో భాగంగా సమగ్ర సర్వే నిర్వహించాల్సి ఉండడంతో గ్రామపంచాయతీ ఎన్నికలు అనుకున్న సమయంలో నిర్వహించలేకపోయారు.




2 లో..

# విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి



బాలల వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభోత్సవంలో కలెక్టర్ పమేలా సత్పతి

9లో..

కరీంనగర్, ప్రభాతవార్త: విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కొత్తపల్లి(హవేలీ)లోని సెంట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠ శాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం నుంచి డిసెంబర్ 2 వరకు నిర్వహిస్తున్న 52వ బాలల జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించి మాట్లాడారు. ప్రశ్నించడం అనేది విద్యార్థి దశలోనే అవలంబించుకున్నట్లయితే ఎన్నో శాస్త్రీయ ఆలోచనలకు, నూతన ఆవిష్కరణలకు, అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు.

## సిఎం పర్యటనకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో రివ్యూ



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: డిసెంబర్ 4న జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో డిసెంబర్ 4న జరిగే ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల..

8లో..

## బాధతో వచ్చే వారికి భరోసా ఇచ్చేలా పని చేయాలి

రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

నూతన సివిల్ కానిస్టేబుల్స్‌కు నియామకపు పత్రాలు



పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త. పోలీస్ స్టేషన్ బాధతో వచ్చే వారికి భరోసా ఇచ్చేలా విధులు నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి పోలీసు శాఖకు ఎంపికైన 392 మంది వివిధ పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్లి 9 నెలల శిక్షణ పూర్తి చేసుకొని..

8లో..

# స్థానిక సమరానికి సమాయత్తం

మొదటి పేజి తరువాయి..

ప్రస్తుతము ఇంటింటి సర్వే కొనసాగుతుంది. వివరాలు ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు. ఆ తర్వాత నివేదికను బీసీ కమిషన్ ప్రభుత్వానికి అప్పగించనుంది. ఈ ప్రక్రియ పూర్తి అయ్యేసరికి మరో నెల రోజులు గడువు పట్టనుంది. బీసీ కమిషన్ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన తర్వాత బిసి రిజర్వేషన్లు ప్రకటించాల్సి ఉంటుంది. గత కొంతకాలంగా అన్ని పార్టీల్లోని బీసీలు కుల గణన చేపట్టాలని ఆందోళనలు చేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేసేందుకు సర్వేను నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ మాసంలో సర్వేకు సంబంధించి ప్రక్రియను పూర్తిగా వించి రిజర్వేషన్లు ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. జనవరి రెండో వారంలో గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ప్రభుత్వం జారీ చేయనుంది. జనవరి లేదా ఫిబ్రవరి మాసంలో ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, నలమాద ఉత్తమ కుమార్ రెడ్డి జనవరిలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నందున పార్టీ శ్రేణులు అంతా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. శుక్రవారం హుజూర్నగర్ నియోజకవర్గంలో మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి పర్యటనలో స్పష్టం చేశారు దీంతో పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. ఇక గ్రామాల్లో ఎన్నికల సందడి, హడావుడి మొదలైంది. వివిధ పార్టీల నాయకులు వ్యూహాత్మకంగా ఇప్పటి నుంచే ముందుకు సాగుతున్నారు. గ్రామాల్లో పట్టు బిగించేందుకు దృష్టి సారించారు. అధికార పార్టీ నాయకులు ఆధిపత్యాన్ని నిలుపుకునేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల లోపే ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేసి ప్రజల ముందుకు వెళ్లేందుకు సిద్ధమవుతోంది. రైతు భరోసా, రెండు లక్షల రూపాయల రుణమాఫీ విషయంలో కూడా రైతులందరికీ న్యాయం జరిగేలా చర్యలు చేపట్టింది. డిసెంబర్లో రైతు భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వము ప్రయత్నిస్తుంది. లేనిపక్షంలో స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపే అవకాశం ఉండటంతో ప్రభుత్వం కూడా ముందు జాగ్రత్తగా అడుగులు వేస్తుంది. పార్టీలకు అతీతంగా ఎన్నికలు జరుగుతాయి. అయినప్పటికీ గ్రామాల్లో పార్టీ వాతావరణం సృష్టిస్తారు. కాంగ్రెస్ పార్టీ నేతలు పలు పార్టీల నాయకులను కాంగ్రెస్ లోకి ఆహ్వానించేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ నాటికి ఇతర పార్టీల వారిని చేర్చుకునేందుకు నిర్ణయించారు. గెలుపే లక్ష్యంగా తీసుకొని కాంగ్రెస్ పక్కా ప్రణాళికతో ముందుకెళ్తుంది. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు ప్రతిపక్ష పార్టీలు సమాయత్తమవుతున్నాయి. ఏ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు సఫలీకృతం అవుతాయో వేచి చూడాల్సిందే. ఇది ఇలా ఉండగా రైతు భరోసా, 2 లక్షల రూపాయల రుణమాఫీ విషయంలో ప్రభుత్వము రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయాల్సి ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం మంది రైతులు వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. రైతుల ఓట్లు పొందాలంటే ప్రభుత్వము అమలు చేస్తామన్న పథకాలను అమలు చేసి తీరకపోతే ఎన్నికల్లో అధికార పార్టీకి నష్టం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వము అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటుంది. సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా రిజర్వేషన్లు మారలున్నాయి. గ్రామాల్లో ఉన్న సామాజిక వర్గాలను బట్టి రిజర్వేషన్లపై అంచనా వేసుకుంటున్నారు. రిజర్వేషన్లపై నలుగురు కూడిన చోట చర్చ జరుగుతుంది. జనవరిలో ఎన్నికలు జరుగుతాయని రాష్ట్ర మంత్రులు ప్రకటించడంతో రిజర్వేషన్ల చర్చ కొనసాగుతుంది. గ్రామాల్లో ఓటర్ల జాబితాలు తయారు చేసిన అధికారులు ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నారు.

గ్రామపంచాయతీ ఎన్నికలకు పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితాలు, తదితర ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేసి ఉంచారు. అక్టోబరు, నవంబర్లో ఎన్నికలు జరుగుతాయని ఉద్దేశంతో ముందుగానే అధికారులు మేల్కొని ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాలు తదితర అంశాలను సిద్ధం చేశారు. ఎప్పుడు నోటిఫికేషన్ వచ్చినా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు. వచ్చే జనవరి, ఫిబ్రవరి మాసాల్లో ఎన్నికలు జరగడం ఖాయమని అనుకొని వివిధ పార్టీల నేతలు గ్రామాల్లో రంగాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. ఇక వరుస స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పిటిసి, పురపాలక సంఘాల ఎన్నికల తో పాటు సింగిల్ విండోఎన్నికలు కూడా జరగనున్నాయి. ఈ క్రమంలో వివిధ పార్టీల నాయకులు ఇప్పటినుంచే పకడ్బందీ కార్యాచరణతో ముందుకు వెళ్తున్నారు. ఎవరు శుభకార్యానికి పిలిచిన హాజరవుతున్నారు. పలు కార్యక్రమాలకు విరాళాలు కూడా అందజేస్తున్నారు. ఆశావాహులు ఇప్పటినుంచే పాట్లు పడుతున్నారు. కాగా అధికార పార్టీ ఎమ్మెల్యేలు అభివృద్ధి పనులపై దృష్టి సారించారు. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు యుద్ధ ప్రాతిపదికపై చేస్తున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నాటికి అభివృద్ధి మేనిఫెస్టో గా ప్రజల ముందుకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఏది ఏమైనాప్పటికీ జనవరి, ఫిబ్రవరి మాసాల్లో ఎన్నికలు జరిగి కొత్త పాలకవర్గాలు కొలువు తీరనున్నాయి.

## ప్రయాణికుల సురక్షిత,భద్రత కోసం మై ఆటో ఈస్ సేఫ్

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రయాణికుల సురక్షిత,భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఆటో రిక్షాల సర్విసెస్ వాహన యాజమాన్యం నుండి అవసరమైన డాక్యుమెంట్లు సమాచారం సేకరించి డిజిటలైజ్ చేసిన తర్వాత క్రోడికరించిన సమాచారంను మై ఆటో ఈస్ సేఫ్ అప్ క్యూఆర్ కోడ్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా పోలీస్ గ్రౌండ్లో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో సుమారు 1500 ఆటోలకు ఆటోముందు,వెనక డ్రైవర్ సీట్ వెనకాల ప్రయాణికులకు కనిపించే విధంగా స్టిక్కరింగ్ చేయడం జరిగిందని రాబోవు కాలంలో జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రతి ఆటోకు కూడా ఈ స్టిక్కరింగ్ చేయడం జరుగుతుందన్నారు.ప్రయాణికులు ఎవరైనా ఆటోలో ప్రయాణించే ముందు మొదటగా ఆ ఆటోకు మై ఆటో ఈస్ సేఫ్ అనే స్టిక్కరింగ్ ఉందా అని గమనించాలని అన్నారు.ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు ఆటో డ్రైవర్ మీతో అసభ్యంగా ప్రవర్తించిన,దురుసుగా మాట్లాడిన మరేయితర సమస్యలు ఎదుర్కొన్న మీరు ప్రయాణిస్తున్న ఆటో డ్రైవర్ సీట్ వెనకాల గల క్యూఆర్ ను స్కాన్ చేసిన వెంటనే అట్టి ఆటో డ్రైవర్కు సంబంధించిన పూర్తి సమాచారం మీ మొబైల్ నందు కనిపిస్తుందని వాటితో పాటుగా ఎమర్జెన్సీ కాల్ ఎమర్జెన్సీ కంప్లేట్ ఆప్షన్స్ రావడం జరుగుతుందన్నారు.వాహనం యొక్క లైవ్ లొకేషన్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్కు వెళ్తుందని వారు వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ వారికి సమాచారం అందవేయడంతో వెంటనే స్పందించి వాహనం యొక్క లైవ్ లొకేషన్కి చేరుకుంటారని అన్నారు.ఎస్పీ స్వయంగా ఆటోలో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన అనంతరం వివరాలను తెలియజేశారు.ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు డ్రైవర్ ప్రయాణికులతో అసభ్యకరంగా ప్రవర్తించిన,ర్యాష్ డ్రైవింగ్,డ్రంక్ అండ్ డ్రైవ్ హిట్ అండ్ రన్ చేసిన ఈ ఆప్ ద్వారా కంప్లైట్ చేయవచ్చన్నారు.ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ ట్రాఫిక్ నియంత్రణలో బాగస్వామ్యం కావాలని,ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దుని పరిమితి మించి ఎక్కించుకోవద్దని చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ రఘుచందర్,ఆర్టీవో శ్రీనివాస్,టౌన్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్,రూరల్ సిఐ కృష్ణరెడ్డి,క్యూఆర్ ఆప్ రుపకర్త రమేష్రెడ్డి,ఆరై వేణు,ట్రాఫిక్ ఎస్సై మల్లేశం,పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు ఓనర్స్ పాల్గొన్నారు.

# డిసెంబర్ 1న ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నివారణ దినోత్సవం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రతి సంవత్సరం డిసెంబర్ ఒకటవ తేదిన ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.ప్రమోద్కుమార్ తెలిపారు.దీని ముఖ్య ఉద్దేశ్యం ఎయిడ్స్ వ్యాధివల్ల మరణించే రేటును తగ్గించడానికి వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన పెంచడం,వ్యాధి కారక క్రిమి ఏ విధంఆ వ్యాపిస్తుందో ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా మెరుగైన జీవన విధానాన్ని అవలంభించినా చేయడం,ప్రపంచ ఆరోగ్య సంస్థ 1988 నుండి ఎయిడ్స్ దినోత్సవాన్ని జరుపుతుంది.ప్రతి సంవత్సరం ఒక కొత్త థీమ్తో ప్రజల్లో అవగాహన కల్పిస్తుంది.ఈ సంవత్సరంలో టేక్ ద రైట్ పాత్ అనే థీమ్తో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపకుండా వారి ప్రాథమిక హక్కులను భంగం కలగకుండా చూడాలన్నదే పంచ ఆరోగ్య సంస్థ ముఖ్య ఉద్దేశం.ఈ సందర్భంగా ఎయిడ్స్ వ్యాపించే విధానాలు వివరిస్తూ సురక్షితం కానీ లైంగిక సంబంధాల వల్ల పరీక్షించని రక్త మార్పిడి ద్వారా పచ్చబొట్లు పొడి పెంచుకోవడం ద్వారా హెచ్ఐవి సోకిన తల్లి నుండి బిడ్డకు సురక్షితం కాని సిరంజీల ద్వారా ఈ వ్యాధి వ్యాపించే అవకాశం ఉన్నదని తెలిపారు.మన జిల్లాలో 4394 మంది హెచ్ఐవి /ఎయిడ్స్ బాధితులు ఉన్నారు.వీరిలో 3885 మంది ఆర్ట్ చికిత్స తీసుకుంటున్నారు.గత ఏప్రిల్ నుండి ఇప్పటి వరకు 104 మందిని గుర్తించారు.ఇందులో చికిత్స అవసరమున్న 100 మందికి లింక్ ఆంటీ రిట్రో వైరల్ చికిత్స అందిస్తున్నామని తెలిపారు.అంతే కాకుండా లింక్ ఆంటీ రిట్రో వైరల్ కేంద్రాలు కోరుట్ల ,మెట్పల్లి ఆసుపత్రుల్లో ఉన్నాయని తెలిపారు.ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉపకేంద్రం లలో హెచ్ఐవి పరీక్షలు ఉచితంగా చేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ అధికారి డాక్టర్ నీలారపు శ్రీనివాస్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కార్తీక మాసం పూజలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని పురాణిపేట్లో గల శ్రీశివపంచాయత్ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో చివరి కార్తీక శనివారం సందర్భంగా ఆలయంలో నిత్య పూజలతో పాటుగా ఆలయంలో మూల విరాట్లకు 1116 కళశాలతో జలాభిషేకం నిర్వహించారు.మహిళలు దీపదానం చేశారు.తరువాత పూజాధికాలు నిర్వహించి భక్తులకు తీర్ధ ప్రసాదాలు వితరణ చేశారు.ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహస్వామి ఉపసకులు మాట్లాడుతూ ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భక్తులు,ఆలయ సేవకులు పాల్గొని విజయవంతం చేశారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ ఎన్నిక

చందుర్తి నవంబర్ 30 (ప్రభాతవార్త):

జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్, కృష్ణయ్య ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యకల పర్శరాములు ఆధ్వర్యంలో నూతన కమిటీలను శనివారం ఎన్నుకున్నారు,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా సంబు ఎలేందర్, వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జిగా దొరిశెట్టి అరుణ్ తేజ చారి, వేములవాడ రూరల్ మండల అధ్యక్షులుగా దానే తిరుపతి, వేములవాడ అర్బన్ మండల ప్రధాన కార్యదర్శిగా చిగుర్ల పరశురాం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా, గడ్డం నరేష్ ,చందుర్తి మండల అధ్యక్షులుగా అమరబండ ప్రసాద్ ను నియమించారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పర్శరాములు మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం విద్య ,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీల హక్కుల కోసం ఎప్పటికప్పుడు పోరాడుతూ ముందుకు వెళ్లాలని కోరారు, త్వరలో గ్రామ గ్రామాన బీసీలను చైతన్య పరుస్తూ వారి హక్కుల కోసం పోరాడుతమన్నారు, ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైరగోని గోపి గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, జిల్లా కార్యదర్శి ఎడ్ల నరేందర్, చిలువేరు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చందుర్తి నవంబర్ 30 (ప్రభాతవార్త):

చందుర్తి మండల కేంద్రంలోని ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్ పంపిణీ చేశారు, గ్రామానికి చెందిన పులి లచ్చయ్యకు 43000. ఒట్టేల శిరీష కు 27,500 చెక్కులను అందజేశారు వివిధ వ్యాధులతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఆర్థిక సహాయం అందజేశారు, ఇరువురికి 70,500 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సత్యం, మర్రి కృష్ణ, నాగుల శంకర్, పోతరాజు రవి, పొంచెట్టి లింగయ్య, మర్రి లక్ష్మణ్ తిరుపతి,పులి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండుగ కార్యక్రమాన్ని వీక్షించిన రైతులు

ఓదెల ప్రభాత వార్త.

ఓదెల మండల కేంద్రం లో నీ రైతు వేదిక లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "రైతు పండగ" కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ మండల రైతు సోదరులు అధికారులు పాల్గొని వీక్షించినారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు సోదరులను ఉద్దేశించి ప్రసంగించారు ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతు సోదరులకు రుణమాఫీ, సన్న వడ్లకు బోనస్ , పెట్టుబడి సాయం, పంట నష్టానికి ఏకారకు పది వేల రూపాయలు, వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, రైతు భీమ లాంటి పథకాలు తెలంగాణ రైతాంగానికి అందిస్తున్నామని అన్నారు ఓదెల మండల రైతులకు సన్న వడ్ల కి బోనస్ 30 నవంబర్ నాటికి మొత్తం1065 రైతుల నుండి ధాన్యం 65536.8 క్వింటల్ల కొనుగోలు చేయగా కు రూ. 32768400/ బోనస్ జమ అయినట్టు ఏవో భాస్కర్ తెలిపారు ఈ కార్యక్రమంలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## సెల్ఫ్ డిఫెన్స్లో శిక్షణ అవసరం

గోదావరిఖని, ప్రభాతవార్త.

సెల్ఫ్ డిఫెన్స్ లో ప్రతీ ఒక్కరికి శిక్షణ అవసరమని, ముఖ్యంగా బాలికలు, మహిళలు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు శిక్షణ తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. 9వ జాతీయ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ కుంగ్ ఫూ కరాటే పోటీలు హన్మకొండ కాజీపేటలో కజామ్ స్పోర్ట్స్ కరాటే-కుంగ్ ఫూ మార్షల్ ఆధ్వర్యంలో ఆదివారం జరుగగా, ఈ పోటీల్లో గోదావరిఖనికి చెందిన హూయాన్-చుంగ్-కుంగ్-పూ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ ఎం.రాజేశం ఆధ్వర్యంలో 30 మంది విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.

వివిధ విభాగాల్లో కె.నిహారిక, ఎండి.గౌస్, అయాన్, వై.తేజశ్రీ, ఎస్కె.రయాన్, జి.లక్ష్మి, జి.రామ్లు, ఎం.శ్యాం, అక్షర, సంజీవ్, ఎస్కె.ఆర్యన్ వివిధ పతకాలను సాధించగా, గురువారం రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ విద్యార్థులను అభినందించి, మెడల్స్, సర్టిఫికేట్స్ ను అందించారు. ఈ సందర్భంగా మాస్టర్ రాములు, విద్యార్థినీ, విద్యార్థులను, తల్లిదండ్రులను సిపి అభినందించారు.

# నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తా

సిఎం రిలీఫ్ ఫండ్,కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కొల్వాయి గ్రామంలో మండలానికి చెందిన 35 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 7 లక్షల 75 వేల రూపాయల విలువగల చెక్కులను 26 మంది ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మిపథకం ద్వారా మంజూరైన 26 లక్షల 3 వేల రూపాయల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మండలంలోని నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం లబ్ధిదారులు,అధికారులు నాయకులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని పేదల కోసం పరితపించే ప్రభుత్వమని ఎవరికి ఎటువంటి కష్టం వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం తరపున తను అండగా ఉంటానని,రైతులకు బడుగు బలహీన వర్గాల కోసం సహాయం చేయడానికి సిద్ధంగా ఉంటామని తెలిపారు.మండలంలో త్వరలోనే వెనుకబడిన వర్గాల పిల్లలకు ఉన్నత విద్యను అందించడానికి తుంగూర్ గ్రామంలో కేజీబివి పాఠశాలను ఏర్పాటు చేస్తున్నామని,త్వరలోనే బీర్‌పూర్ మండలం అభివృద్ధి మార్గంలో ముందుకు సాగేలా తనవంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ల రాంచందర్‌రావు,సీనియర్ నాయకులు నారపాక రమేష్,యువజన నాయకులు గాజర్ల రామచంద్రంగౌడ్,మాజీ సర్పంచ్ ఎనగందుల అశోక్‌లక్ష్మి,బోడ సాగర్,మహిపాల్‌రెడ్డి,మాజీ ఎంపిటిసి సుశీన్ స్వజన్,సీనియర్ నాయకులు ఆడెపు రవి,మిట్టపల్లి గంగన్న,శీలం రమేష్, మండల,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గోదావరి నదిమతల్లికి హారతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కో కన్వీనర్ క్యాతం వెంకట రమణ ఆధ్వర్యంలో స్థానిక గోదావరి తీరాన వైభవంగా నదిమతల్లికి హారతి కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సమితి అధ్యక్షులు డాక్టర్.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి, గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీవాణి, డెంటిస్ట్ రమ్య చిరంజీవులు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒజ్జల వెంకటేశ్వర శర్మ నేతృత్వంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి, గోదావరి తల్లికి నక్షత్ర హారతి, కర్పూర హారతి, దూప హారతి, ఏకహారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి నాయకులు ఈసంపల్లి



వెంకన్న, కృష్ణమూర్తి, ఉత్సవ సమితి నాయకులు నలుమాస సత్తయ్య, తాటిపల్లి వెంకన్న, గుండ మంజూల, అంశాల వీరేశం, పొన్నం ఆంజనేయులు గౌడ్, కోడూరి రమేష్, శైలజ, రజిత, కృష్ణప్రియ, పద్మ తదితరులున్నారు.

# దళితులను అంటరానివారిగా చూస్తే చర్యలు

**- ముత్తారం తహశీల్దార్ పి.సుమన్**

ముత్తారం, ప్రభాతవార్త.



ఎక్కడైనా దళితులను అంటరానివారిగా చూస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ముత్తారం తహశీల్దార్ పి.సుమన్ హెచ్చరించారు. శనివారం ముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామంలో గల ఎస్సీ కమ్యూనిటీ హాల్‌లో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని తహశీల్దార్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులను చిన్న చూపు చూడవద్దని, ఆలయాల్లోకి అనుమతించకపోవడం, రెండు గ్లాసుల విధానాన్ని పాటించడం లాంటివి చేసినట్లయితే చట్టపరంగా శిక్షార్హులవుతారని హెచ్చరించారు. అంతేగాకుండా అంటరానితనం నిర్మూలన, మూఢ నమ్మకాలపై అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ పథకాలను ఈ సందర్భంగా తహశీల్దార్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సురేష్, ఎంఇఓ ఓదెలు, ఆర్ఐ రాజబాబు, సీనియర్ అసిస్టెంట్లు భవానీ ప్రసాద్, రవీందర్, జూనియర్ అసిస్టెంట్ సాయితోపాటు గ్రామస్తులున్నారు.

# ఐఎన్‌టియుసి నేతల సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 ఆపరేషన్స్ సైట్ ఆఫీస్‌లో ఎక్స్‌ప్లోజివ్స్ క్యారియర్ జిట్టవేణి ఎల్లయ్య, ఎలక్ట్రీషియన్ (ఓసిపిఎస్) పి.జ్ఞానేశ్వర్ గుప్తా, పంప్ ఆపరేటర్ బర్ల ఓదెలు శనివారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా వారిని ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి గద్దం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొలిపాక సారయ్య, మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మోతుకూరి సాంబయ్య, తోకల ప్రవీణ్ రెడ్డి, కుమ్మరికుంట రవీందర్, చంద్రయ్య, గంధం శ్రీనివాస్, పెద్ది సమ్మయ్య, పన్నాల కనక సేన రెడ్డి, ఒద్ది శంకర్, మజార్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనపై ర్యాలీ

ముత్తారం, ప్రభాతవార్త.



జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ముత్తారం మండల కేంద్రంలో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమ ర్యాలీని శనివారం నిర్వహించారు. మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్ రావు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ర్యాలీ చేపట్టారు. డిసెంబర్ 2 నుంచి 15 వరకు కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరుగుతుందని మండల వైద్యాధికారి తెలిపారు. స్పర్శ లేని మచ్చలు ఉన్న, కాళ్లు, చేతులు, వ్రేళ్లు మొద్దుబారినట్లు ఉన్న, తిమ్మిర్లు వచ్చినట్లు అనిపించిన, ఎర్రని రాగి రంగు లాంటి స్పర్శలేని మచ్చలు ఉన్న ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించాలని ఆయన సూచించారు. కుష్టు వ్యాధిని మొదట్లోనే గుర్తిస్తే నివారించడం సులువవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పదవీ విరమణ ఆత్మీయ సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



ఎస్ఎంఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన పదవీ విరమణ పొందిన ఎన్.రమేష్‌కు శనివారం ప్లాంట్ ఆవరణలో ఆత్మీయ సన్మానం చేశారు. అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జిఎం కొప్పుల వెంకటేశ్వర్లు, రామగుండం రీజియన్ సేఫ్టీ జిఎం కెహెచ్‌ఎన్.గుప్తా, ఎక్స్‌ప్లోజివ్స్ జనరల్ మేనేజర్ డి.బైద్య, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ కొలిపాక నాగేశ్వర రావులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్.రమేష్ సింగరేణిలో సుమారు 41 సంవత్సరాల పాటు వివిధ హోదాలలో, వివిధ గనులు, విభాగాలలో అంకిత భావంతో అందించి సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులున్నారు.

## నేరాలు-దారుణాలు

# ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన ఇంజనీరింగ్ 3వ సంవత్సరం చదువుతున్న మృతుడు వేముల సిద్ధార్థ గత రెండు నెలలుగా కాలేజీకి వెళ్లకుండా ఉండడంతో తండ్రి మందలించడంతో మానసికంగా కృంగి జీవితం పై విరక్తి చెంది గత బుధవారం పురుగుల మందు తాగి ఆత్మయత్నానికి పాల్పడ్డాడు. దీన్ని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందగా తండ్రి రమేష్ ఫిర్యాదు పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

# సింహగర్జనను జయప్రదం చేయండి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



మాలల ఐక్యతను చాటేందుకు హైదరాబాద్‌లో జరుగనున్న సింహగర్జనను జయప్రదం చేయాలని మాల సంఘం యైటింక్లయిన్‌కాలనీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం కాలనీలో జరిగిన మాల కుల బాంధవుల సమావేశంలో పలువురు మాట్లాడారు. డిసెంబర్ 1న హైదరాబాద్‌లోని జింఖానా గ్రౌండ్‌లో జరుగనున్న మాలల సింహగర్జనకు మాల కుల బాంధవులు కుటుంబ సమేతంగా హాజరై ప్రభుత్వాలకు మాలల సత్తా చాటాలని పిలుపునిచ్చారు. 1న ఉదయం 8గంటలకు కాలనీ నుంచి బస్సు బయలు దేరుతుందని, హైదరాబాద్‌లో 12గంటలకు సింహగర్జన కార్యక్రమం ఉంటుందని, మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేదరి నర్సింగ రావు, ఒరం సురేష్, చెలిమెల శ్రీనివాస్, బైరం సదానందం, మేదరి రవితేజ, కంక శ్రావణ్ కుమార్, కాటం భాస్కర్, దుబాసి కార్తీక్, పలిగి హరికిషన్ తదితరులున్నారు.

# అంటరానితనం రూపు మాపాలి

పెగడపల్లి నవంబర్ 30, ప్రభాతవార్త:

అంటరానితనం రూపుమాపాలని మండల పంచాయతీ అధికారి




మహేందర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ జమున పేర్కొన్నారు. మండలంలోని బత్కపెల్లి గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ అంటరానితనం రూపుమాపాలని పౌరులు అందరు సమానులేనని అన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని, నిమ్న జాతుల వారిని కించపరిస్తే చట్ట ప్రకారం శిక్ష పడుతుందన్నారు. సమాజంలోని పౌరులందరూ తమ హక్కులను పొందాలని పేర్కొన్నారు. మాజీ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి, పంచాయితీ కార్యదర్శి నిఖిల్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ రవీందర్, కానిస్టేబుల్ ఎల్లయ్య, నాయకులు ఎలగొండ కృష్ణ హరి, తుమ్మల లచ్చయ్య, మద్దెల సుధీర్, బొమ్మెర్ల శంకరయ్య, చింతకుంట శ్రీనివాస్, బొమ్మల నరేష్, సుంకె లచ్చయ్య, పొన్నగంటి రాజయ్య, సుంకె దుర్గాప్రసాద్, ప్రశాంత్, పద్మారావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భగవద్గీత కంఠస్థ పోటీలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎన్టీపీసీ విశ్వభారతి హైస్కూల్‌లో గీతా ప్రచార సమితి ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పోటీలు గురువారం జరిగాయి. ఎన్టీపీసీలోని విశ్వభారతి, సెయింట్ జోసెఫ్ హైస్కూల్, నవోదయ హైస్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, సాయి విద్యాలయం తదితర పాఠశాలలకు చెందిన 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా గీతా ప్రచార సమితి తరుపున వేపూరి రాములు గౌడ్, సత్యనారాయణ, లక్ష్మణ్, స్వామి పాల్గొన్నారు. విశ్వభారతి విద్యా సంస్థల అధినేత బందారపు యాదగిరి గౌడ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. కాగా ఈ పోటీల్లో జశ్వంత్, నిక్షిప్త, మేఘన, వివేష్, అక్షర, నితిక్, ఆధ్య, పూనం, మనస్విని వివిధ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారు అభినందించారు.

# వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా రైతు పండగ కార్యక్రమం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని అయిలాపూర్ గ్రామ రైతు వేదికలో ప్రభుత్వం నిర్వహించిన రైతు పండగ కార్యక్రమాన్ని స్థానిక నాయకులు, రైతులు వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా వీక్షించారు. ముఖ్యమంత్రి, మంత్రులు మహబూబ్‌నగర్‌లో హాజరైన రైతు పండగను రైతు వేదిక ద్వారా అధికారులు, రైతులు వీడియో కాన్ఫిరెన్స్‌లో పాల్గొనగా మండలంలోని 920మంది రైతులకు రూ. 7కోట్ల 99లక్షల రుణమాఫీ చేయబోతున్నారని తెలిపారు. రైతు రుణమాఫీతో పాటూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించిన ఇతర పథకాలు, వాటిని లబ్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నాగమణి, మార్కెట్ కమిటీ చైర్మెన్ అంజిరెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ సాయిరెడ్డి, డైరెక్టర్లు, రైతులు, జువ్వాడి కృష్ణారావు, ఏఈఓలు షమీన, నరేష్, శ్రీహరి, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**మేడిపల్లిలో...**

మేడిపల్లి : మహబూబ్‌నగర్‌లో జరిగిన రైతు పండుగ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ మేడిపల్లి ఆధ్వర్యంలో మేడిపల్లి రైతు వేదికలో ప్రత్యక్ష ప్రచారం చేసి రైతులతో వీక్షించారు. ఈ కార్య క్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రామ్‌చందర్, మండల వ్యవసాయాధికారి ఎండి.షాహిద్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మెన్ వినోద్, మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంపై సమీక్షా సమావేశం

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్లు, ప్రిన్సిపాల్స్, రెసిడెని ్ష యల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్న భోజనంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర ్భంగా తహశీల్దార్ కిషన్ మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విధిగా మెనూ ప్రకారం భోజనంను విద్యార్థులకు అందించాలన్నారు. వంట పాత్రలను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నీటి నిల్వలు ఉండకుండా చూడాలని, త్రాగునీటి ట్యాంక్‌లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ, ఎంపీఓ కృపాకర్, మండల విద్యాధికారి గంగుల నరేశం, నోడల్ అధికారి రాజేంద్రప్రసాద్, హెచ్ఎంలు



ఆనంద్‌రావు, కృష్ణమోహన్, భూమయ్య, శ్రీనివాస్, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

# రెవివేబుల్ ఎనర్జీ సోర్సెస్‌పై వ్యాసరచన పోటీలు

భీమారం, ప్రభాతవార్త



ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా కలెక్టర్, విద్యాశాఖాధికారి ఆదేశాలఅ మేరకు డిసెంబర్ 1న మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో రెవివేబుల్ ఎనర్జీ సోరె ్సస్‌పై వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల ఎంఈఓ మధు సూధనరెడ్డి తెలిపారు. ఈ పోటీలకు మండలంలోని అన్ని పాఠశాల నుండి 6నుండి 10వ తరగతి విద్యార్థులు హాజరుకావాలని కోరారు.

# పురపాలక సంఘు కౌన్సిల్ సాధారణ సమావేశం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో 16అంశాలను పొందుపరచగా అట్టి అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ మీటింగ్ ద్వారా పట్టణంలోని పలు ఏరియాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తీర్చాలని కౌన్సిల్ సభ్యులు కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కమీషనర్ బట్టు తిరుపతి, డీఈఈ సురేష్, మేనేజర్ శ్రీనివాస్, టీపీఓ ప్రవీణ్‌కుమార్, జెఎఓ శివకుమార్, ఏఈ అరుణ్‌కుమార్, కౌన్సిల్ సభ్యులు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# దళితుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:

పెద్దపల్ల పట్టణానికి చెందిన దళితుడు కట్కూరి సందీప్ పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడిపల్లి బాపయ్య, ఐరుగురాల సంతోష్, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పరపు సురేష్ డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టణంలో నివాసముంటున్న కట్కూరి సందీప్ ఇంటిపై గుండారం గ్రామానికి చెందిన ముగ్గురు ముదిరాజ్ కులానికి చెందిన వారు దాడి చేసి సందీప్ ను తీవ్రంగా గాయపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితుల దాడితో బాధితుడికి ముక్కుకు తీవ్రంగా గాయం అయ్యిందని అన్నారు. దళితులపై దాడులు జరగకుండా నిందితులపై కఠిన సెక్షన్లను పెట్టు శిక్ష పడేలా చూడాలని పోలీసులను కోరారు. విలేకరుల సమావేశంలో చిలుక ఆనంద్, బాధితుడు కట్కూరి సందీప్, బొంకూరి రాజమల్లు, నూర్ బీనా, గౌరమ్మ, మమత, చిలకమ్మ, అరికిల్ల పద్మ పాల్గొన్నారు.

# క్షయ నిర్మూలనకు అవగాహన సదస్సులు నిర్వహించాలి

కోరుట్ల, ప్రభాతవార్త



క్షయ వ్యాధి నివారణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని ఏరియా ఆస్పత్రిలో క్షయ విజేతలకు టీబీ అలర్ట్ ఇండియా, ఇంపాక్ట్ ఇండియా ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి లక్షణాలు, నివారణ, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు వివరించారు. గతంలో క్షయ వ్యాధికి గురై సంపూర్ణంగా చికిత్స వాడి కొలుకున్న టీబీ చాంపియన్స్‌లు గ్రామాల్లో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీ పీఎం హరీష్, సూపర్‌వైజర్ ఇమ్రాన్, ఆంజనేయులు, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.


# శ్రీవేంకటేశ్వర ఆలయ నూతన కమిటీ నియామకం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త



మండలంలోని వెంకటాపూర్ గ్రామంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నూతన కమిటీకై దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేయగా, అట్టి ఉత్తర్వుల పత్రాన్ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అందజేశారు. ఆలయ కమిటీ అధ్యక్షునిగా కటుకం రాజేష్, డైరెక్టర్లుగా పిట్టల రమేష్, ద్యాగ రాజిరెడ్డి, పోతుగంటి రాజేశంగౌడ్, బర్కాము గంగాలక్ష్మీనర్సయ్య, నూతిపల్లి మధు, గంధ్ర వెంకటగోపాల్‌రావులు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంతం రాజం, రవీందర్‌రెడ్డి, చిట్టి బాబు, గంగాధర్, సత్యనారాయణ,. వెంకటేష్, నాగభూషణం, రమేష్, దేవేందర్, శంకర్, నసీర్‌లు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త



# మధ్యాహ్న భోజన నాణ్యతలో లోపానికి ప్రభుత్వమే కారణం

కోరుట్ల, ప్రభాతవార్త



మధ్యాహ్న భోజన నాణ్యత లోపానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని ఏఐటీయూసీ అధ్యక్షుడు సుతారి రాములు అన్నారు. శనివారం సి.ప్రభాకర్ భవన్‌లో జరిగిన మధ్యాహ్న భోజన సమస్యలపై ఆయన మాట్లాడుతూ ఒక విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించడానికి రూ. 25ఖర్చు అవుతుంటే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రూ. 5.45లు, ఉన్నత పాఠశాలకు రూ. 8.17లు, ప్రాథమిక పాఠశాలకు 74పైసలు, ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ. 1.2పైసలు పెంచుతూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడానికి ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు పద్మ, సాయమ్మ, భాగ్య, జమున, కొంతం రాజు, చంద్రకళ, సఫియా బేగం, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన కోరుట్ల సేవాదళ్

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కరీంనగర్‌లోని వన్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన గొడిసెల తిరుపతి అనే వ్యక్తి గుండె శస్త్ర చికిత్స నిమిత్తం చేరారు. ఆయనకు బి-పాజిటివ్ రక్తం అవసరం అవ్వగా కోరుట్ల జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్ కోరుట్ల సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజుకు సమాచారం అందించారు. స్పందించిన నాగరాజు పట్టణానికి చెందిన జిల్లా ఉదయ్, బోయిని మహేష్‌లకు తెలుపగా, వారు కరీంనగర్ వెళ్లి రక్తదానం చేసి ఆదుకున్నారు. రక్తదానం చేసిన యువకులను ఆస్పత్రి సిబ్బంది, రోగి బంధువులు తదితరులు అభినందించారు.

# లిటిల్ ఫ్లవర్ విద్యార్థికి బంగారు పతకం

కోరుట్ల, ప్రభాతవార్త



కాంటినెంటల్ షోటోకన్ కరాటే దూ ఇండియా ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్ షిప్, సీనియర్ సినీ హీరో రెబల్ స్టార్ కృష్ణంరాజు మెమోరియల్ కప్ -2024పోటీలు నవంబర్ 22,23,24వ తేదిల్లో జరిగాయి. ఈ పోటీల్లో లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు కుందారపు బన్‌శిధర్ కటా విభాగంలో బంగారు పతకం, హర్షిత్ కటా విభాగంలో వెండి పతకం సాధించారు. ఈ పతకాలు సాధించిన విద్యార్థులను స్కూల్ వ్యవస్థాపకులు తుమ్మనపల్లి సత్యనారాయణ, కరస్పాండెంట్ మనోజ్‌కుమార్, ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, కరాటే కోచ్ అల్లె రమేష్‌లు అభినందించారు.

# డిసెంబర్ 1 నుంచి 9 వరకు ఘనంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల నిర్వహణ

**-జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

డిసెంబర్ 1 నుండి డిసెంబర్ 9 వరకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ఘనంగా ప్రజాపాలన ప్రజా విజయో త్సవాల నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 1న విద్యాశాఖ ఆధ్వర్యంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలల రెండవ దశ నిర్మాణాల శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహిస్తామని పాఠశాల విద్యార్థులకు స్వీట్ల పంపిణీ,వ్యాసరచన పోటీలు నిర్వహిస్తామని, సిఎం కప్ పేరిట క్రీడ పోటీలు నిర్వహణ ఉంటుందని అన్నారు.డిసెంబర్ 2న 16 నర్సింగ్ కాలేజీలు,28 పారామెడికల్ కళాశాలలను 213 నూతన అంబులెన్స్ 33 ట్రాన్స్ జెండర్ల క్లినిక్‌లు ప్రారంభిస్తారని అన్నారు.డిసెంబర్ 3న హైదరాబాద్‌లో నిర్మించిన అరంఘర్ నుంచి జూపార్క్‌పై ఓవర్,485 ఎంఎల్‌డి సామర్థ్యం గల 6 ఎస్టీపీ,150 కోట్లతో చేపట్టిన సుందరీకరణ పనులు,17 కోట్లతో చేపట్టిన వర్షపు నీరు నిల్వ స్ట్రక్చర్స్ ప్రారంభిస్తారని,అదే సమయంలో కేబిఆర్ పార్క్ వద్ద మల్టీ లెవెల్ ఫ్లై ఓవర్ పనులు,5942 కోట్లతో చేపట్టే హెచ్‌సిటిఐ పనులు 586 కోట్లతో చేపట్టే ఎస్ఎన్‌డిపి పనులు శంకుస్థాపన జరుగుతుందని అన్నారు.జిల్లాలోని మున్సిపాలిటీలలో కార్యాలయాల్లో విద్యుత్ దీపాలంకరణ చేయడం,మున్సిపల్ కార్మికులకు హెల్త్ క్యాంపుల నిర్వహణ,పారిశుధ్య సిబ్బందికి, అవసరమైన సేఫ్టీ ఎక్విప్మెంట్ పిపిఈ పంపిణీ,అమృత పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు.డిసెంబర్ 4న హైదరాబాద్‌లో తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ బోనా నెక్ శంకుస్థాపన వర్చువల్ సఫారీ థీం పార్క్,వృక్ష పరిచయ క్షేత్రం ప్రారంభిస్తామని అదే రోజు సాయంత్రం పెద్దపల్లి జిల్లాలో బహిరంగ సభ నిర్వహించి 9007 మంది అభ్యర్థులకు నియామకపత్రాలు అందజేస్తారని తెలిపారు.డిసెంబర్ 5న హైదరాబాద్ మాదాపూర్‌లో మహిళా శక్తి బజార్ ప్రారంభోత్సవం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం విజయాలపై శివశక్తి మహిళా సంఘాలలో చర్చ నిర్వహించాలని అన్నారు.డిసెంబర్ 6న యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ ప్రారంభోత్సవం 244 సబ్‌స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన ఉంటుందని అన్నారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు హైదరాబాద్‌లో ఘనంగా వేడుకలు జరుగుతాయని అన్నారు. చివరి రోజున తెలంగాణ తల్లి విగ్రహాన్ని లక్ష మంది మహిళల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. ప్రజాపాలన ప్రజా దినోత్సవ కార్యక్రమాలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.






## ప్రభుత్వ పాఠశాలల బంధు విజయవంతం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు బంధు విజయవంతం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బొల్లారపు వినోద్ కుమార్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది గడుస్తున్నా ఇంత వరకు విద్యాశాఖ మంత్రి అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో తరుచూ ఫుడ్ ఫాయిజన్ ఘటనలు ఎక్కువవుతున్నాయని అన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తనిఖీలు నిర్వహించాలని ఫుడ్ నాణ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని కోరారు.అదే విధంగా ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వినయ్,అరవింద్,జీవన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల ఏర్పాటుతో నేర నియంత్రణ అరికట్టవచ్చు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలంలోని మసీదులు చర్చిలు టెంపుల్స్ ఇంచార్జీలతో స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్‌లో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది.సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సిసి కెమెరాలు ఏర్పాటుతో నేరాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించవచ్చని సిసి కెమెరాలతో అసాంఘీక సంఘటనలు కొంత మేరకు కట్టడి చేయువచ్చని శనివారం రోజున జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగిత్యాల రూరల్ సిఐ శ్రీకృష్ణారెడ్డి,ఎస్సై సదాకర్ తెలిపారు.అందరూ కమ్యూనిటీగా ముందుకు వచ్చి సిసి కెమెరాలు ఏర్పాటుకు సహకరించాలని కోరినారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవకాశం ఉంటుందని తెలిపారు.



## పలు కుటుంబాలకు పరామర్శ

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని పలు గ్రామాలలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పర్యటించారు.పర్యటనలో భాగంగా బీర్‌పూర్ మండలంలోని రంగసాగర్ కండ్లపల్లి ఇందిరానగర్ కాలనీలో కాంగ్రెస్ నాయకులు సతీష్ తండ్రి అజ్మీర రమేష్ తండ్రి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు చెరుపూర్తి సుభాష్ యాదవ్,ఉమ్మడి మండల ప్రచార అధ్యక్షులు గుడిసె జితేంధర్‌యాదవ్,కాంగ్రెస్‌పార్టీ మండల ఉపాధ్యాక్షులు జోగిరెడ్డి మాజీ ఎంపిపి రమేష్,వైస్ ఎంపిపి లక్ష్మణరావు, కొల్వాయి సింగిల్ విండో చైర్మన్ నవీన్‌రావు,సారంగాపూర్ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి, భూమారావు, శంకర్,తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి కృషి

**-పట్టణ చివరి వార్డుల మౌలిక వసతులు ఏర్పాటు**

**-మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు. జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో పురపాలక సంఘ అధ్యక్షురాలు అడువాల జ్యోతిలక్ష్మణ్ అధ్యక్షతన నవంబర్ 2024 మాసం కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జగిత్యాల పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కమ్యూనిటీ హాల్స్ వివిధ అభివృద్ధి పనులు, నూకపల్లి 2బిఎచ్‌కె అర్బన్ కాలనీలో స్కూల్ హాస్పిటల్ వార్డ్ ఆఫీస్ పోలీస్ ఔట్ పోస్ట్,టెంపుల్ మజీద్,చర్చి,స్మశానవాటిక ఇతరాత్రా మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ రూ.100 కోట్లు మంజూరు చేయుటకు ముఖ్యమంత్రిని కోరగా స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద రూ.100 కోట్లు మంజూరు చేయుటకు సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి కార్యాలయం నుండి డిపిఆర్ త్వరితగతిన తయారుచేసి పంపుటకు ఆదేశాలు జారీచేసినందున ఇందులకు ముఖ్యమంత్రికి మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు తీర్మానం ద్వారా దన్యవాదాలు తెలిపారు.కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నక్షా అనే పథకం కింద తెలంగాణ రాష్ట్రంలోని 10 పట్టణాలకు మంజూరు అయ్యే విధంగా కృషి చేసిన ఎమ్మెల్యేకు ముఖ్యమంత్రికి మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు దన్యవాదాలు తెలిపారు.నూకపల్లి అర్బన్ కాలనీని మున్సిపల్ యందు విలీనం చేయుటకు నూతన మాస్టర్ ప్లాన్ మార్గదర్శకాల ప్రకారం రైతుల భూములకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా నూతన మాస్టర్‌ప్లాన్ తయారు చేయుటకు కౌన్సిల్ ఆమోదంతో ప్రభుత్వంకు పంపుటకు కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానించారు.వీధి దీపాల ఏర్పాటుకు రూ.45 లక్షలు,ఫైనాన్స్ కమీషన్ గ్రాంట్ రూ.150 లక్షలు అలాగే మున్సిపల్ సాధారణ నిధులు రూ.115 లక్షల కేటాయింపు మున్సిపల్ పారిశుద్ధ్య శాశ్వత కాంట్రాక్టు కార్మికులకు దుస్తులు,కొబ్బరి నూనె,సబ్బులు అందజేయుటకు గాంధీ విగ్రహ అంబేద్కర్ చౌరస్తా మరమ్మత్తులకు నిధులు కేటాయిస్తూ కౌన్సిల్ ఆమోదించారు.ఈ సమావేశంలో ప్రవేశపెట్టిన 32 అజెండా అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు.ఈ సమావేశంలో కౌన్సిల్ సభ్యులు,కోఆప్షన్ సభ్యులు,మున్సిపల్ కమీషనర్ మున్సిపల్ ఇంజనీర్,మున్సిపల్ అసిస్టెంట్, ఇంజనీయర్లు,టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండల రూరల్ లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన నలువాల భరత్ 27 సంవత్సరాలు లక్ష్మీపూర్ గ్రామం నుండి జగిత్యాలకు తన ద్విచక్ర వాహనంపై వస్తుండగా తేది 29.11.2024 రోజున రాత్రి 8 గంటల ప్రాంతంలో లక్ష్మీపూర్ గ్రామ కమాన్ దగ్గర అదుపుతప్పి రోడ్డు ప్రక్కన చెట్టుకు ఢీకొని తలకు తీవ్ర రక్త గాయాలై అక్కడికక్కడే చనిపోయాడు.ఈ ప్రమాదంపై మృతుడి భార్య నలువాల మధుమిత ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీస్‌లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం రేకులపల్లి గ్రామానికి చెందిన వారికి మంజూరైన సిఎం సహాయనిధి చెక్కులు కొండ్రు సత్తన్న 12 వేలు,తోకల వెంకటమ్మ 17,500,గుమ్మల పోసవ్వ 14,500 సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ఆదేశం మేరకు రేట్లపల్లి కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా వారి కుటుంబాలకు అందజేశారు.కష్టకాలంలో తమ కుటుంబానికి సిఎం సహాయనిధి ద్వారా సహాయంగా పొందుటకు కృషి చేసినటువంటి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి బీర్‌పూర్ మండల కాంగ్రెస్ కార్యకర్తలకు రేకులపల్లి కాంగ్రెస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు



## అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించారు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి.అంగన్వాడీ ఉద్యోగస్తులతో మాట్లాడి వారి ఉద్యోగ విధి విధానాలను ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఏ సమస్య ఉన్న ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారిస్తా అని తెలిపారు.నరసింహులపల్లి గ్రామానికి అంగన్వాడీ కేంద్రానికి బిల్డింగ్ మంజూరు ఇప్పిస్తా అని పట్టభద్రుల ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు.



## మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణ బాధ్యతల నుండి ఉపాధ్యాయులను పూర్తిగా తప్పించాలి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ప్రధానోపాధ్యాయులను కేవలం బోధనకు మాత్రమే పరిమితం చేస్తూ మధ్యాహ్న భోజన పథకం పర్యవేక్షణ బాధ్యతల నుండి పూర్తిగా తప్పించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం రాయికల్ మండలంలో పలు పాఠశాలల్లో ఎస్టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.వివిధ పాఠశాలల్లో జరిగిన సమావేశాల్లో జిల్లా అధ్యక్షులు మచ్చ శంకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి బైరం హరికిరణ్ మాట్లాడుతూ తమిళనాడు తరహాలో ఉపాధ్యాయుల ప్రమేయం లేకుండా నిర్వహించే సెంట్రలైజ్డ్ కిచెన్ మాదిరిగా రాష్ట్రంలో కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించాలని వారు సూచించారు.ప్రభుత్వం ప్రకటించిన మెనూకు బహిరంగ మార్కెట్ ధరలకు పొంతన లేకపోవడంతో నాణ్యత లోపిస్తుందని అన్నారు.జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పాలేపు శివరామకృష్ణ,రాయికల్,మండల శాఖ అధ్యక్షులు విద్యామణి కృష్ణ,ఆడేపు రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి ప్రభుత్వ పథకాలు

### -కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు

మెట్ పల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేస్తుందని కాంగ్రేస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. మెటుపల్లి పట్టణంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో శనివారం నర్సింగరావు విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, ఎమ్మెల్సీ కవిత లు గతంలో చక్కర కర్మాగారాలు వంద రోజుల్లో తెరిపిస్తామని బూటకపు హామీలు ఇచ్చి ,మాట మరిచారని ఎద్దేవా చేశారు.కాంగ్రేస్ ప్రభుత్వం చక్కర కర్మాగారల బకాయి రూ. 170 కోట్లు చెల్లించిందని గుర్తు చేశారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు 15వ తారీకు వరకు జీతాలు ఇవ్వలేదని, కాంగ్రేస్ ప్రజా పాలన ప్రభుత్వం వచ్చాక ప్రతి నెల ఒకటో తేదీన ఉద్యోగులకు వేతనాలు వస్తున్నాయని, రైతులను,నిరుద్యోగులను, ఉద్యోగస్తులను మోసం చేసి ఇంటింటికి ప్రభుత్వ ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి తదితర హామీలు ఇచ్చిన బిఆర్ ఎస్ ప్రభుత్వం ఏ ఒక్కటి అమలు చేయకపోగా.. పక్కాగా ప్రజా పాలన నిర్వహిస్తున్న కాంగ్రేస్ ప్రభుత్వం పై బి ఆర్ ఎస్ నాయకులు ఓర్వలేక విమర్శలు చేయడం సిగ్గుచేటని



విమర్శించారు.ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కోసం ప్రతిపక్ష నాయకులు సహకరించాలి కానీ,వీరి వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ, మండల, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు జెట్టి లింగం, తిపిరెడ్డి అంజిరెడ్డి, అల్లూరి మహేందర్ రెడ్డి ,నాయకులు యామ రాజయ్య, ఎర్రోళ్ల హనుమాండ్లు, జెట్టి లక్ష్మణ్ , మార్గం గంగాధర్, పాలెపు నీల, రాజేశ్వర్ గౌడ్ ,విజయ్ గౌడ్, ముఖీమ్, సలీం, రాంప్రసాద్ పాల్గొన్నారు.

# పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రతకు చర్యలు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



పాఠశాల పరిసరాల్లో పరిశుభ్రతకు ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని ,విద్యార్థులకు భోజనం విషయంలో శ్రద్ధ వహించాలని మెటుపల్లి ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు.మెటుపల్లి పట్టణ శివారులో గల మైనారిటీ గురుకుల పాఠశాల ను ఆర్డీవో శ్రీనివాస్ , కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భోజనశాల, భోజనానికి సంబంధించిన త్రాగు నీరు, పడక గదులను పరిశీలించిన అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అలాగే పాఠశాలలో ఏమైనా అసౌకర్యాలు ,ఇబ్బందులు ఉన్నా ఆర్డీవో దృష్టికి తీసుకు వచ్చిన,లేదా మా దృష్టికి తీసుకవచ్చినా పరిష్కరిస్తామని కృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెటుపల్లి పట్టణ , బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు జెట్టి లింగం,అల్లూరి మహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు యమా రాజయ్య,ఎర్రోళ్ల హన్మాంఢ్లు మాజీ సర్పంచులు పుదారి నర్సాగౌడ్, కోమిరెడ్డి లింగారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జీవన్,కోరుట్ల పట్టణ,మండల,బ్లాక్ అధ్యక్షులు గంగాధర్, కమతం రాజం, సత్యనారాయణ గౌడ్,ముకేమ్, పలువురు నాయ కులు పాల్గొన్ననారు.

## సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన జువ్వాడి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



పట్టణంలో ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి నర్సింగ్ రావు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం నర్సింగరావు గారు మాట్లాడుతూ.. 28 మంది సీఎం రిలీఫ్ లబ్ధిదారులకు 10 లక్షల19 వేల 500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని పేద ప్రజలు ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొంది వారికి కొంత మేర సహాయం చేయాలని ఉద్దేశంతో ప్రభ్నుత్వ సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల ద్వారా కొంతమేర సహాయం చేసినట్టు అవుతుందని ఈ ప్రజా పాలన ప్రభుత్వం అత్యధికంగా ఇస్తుందని దీనిని ప్రవేట్ హాస్పిటల్ చికిత్స పొందిన వారు సద్వినియోగం చేసుకోవాలని అలాగే ప్రజాపాలన ప్రభుత్వం పేదలకు సంవత్సరంలోనే అత్యధిక అభివృద్ధి చేసిందని రైతులను రుణమాఫీ నుండి విముక్తి కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజిరెడ్డి మహేందర్ రెడ్డి ,ఎలాల జలపతి రెడ్డి ,కౌన్సిలర్ యమ రాజయ్య, ఎర్రోళ్ల హనుమాన్లు, జట్టి లక్ష్మణ్ కో ఆప్షన్ మార్గం గంగాధర్ ,మాధవరెడ్డి, చర్లపల్లి రాజేశ్వర్గౌడ్, నర్సాగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ సొసైటీలో రైతు పండుగ వేడుకలు

సుల్తానాబాద్ ప్రభాతవా

స్తుల్తానాబాద్ ప్రాథమిక సహకార సంఘంలో శనివారం సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతు పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రైతు రాజులా బ్రతికేలా సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నాడని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో 11 24 సభ్యులకు గాను ఆరు కోట్ల,95 లక్షల 96 వేల 449 రూపాయలు జరిగాయని సంఘ పరిధిలో 10 సెంటర్లలో వరి ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని తెలిపారు. 505 మంది రైతులకు1,59, 25,000 రూపాయలను సన్న వడ్లకు రైతుల అకౌంట్లో ప్రభుత్వం జమ చేసిందని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ లో 881 మంది రైతులకు 7 కోట్ల 91 లక్షల 75 వేల 100 రూపాయల క్రాఫ్ లోన్ అందించామని పేర్కొన్నారు.డైరెక్టర్లు గోపయ్య, సురేష్ రెడ్డి, మేకల రాజయ్య, క్యాదాసి లచ్చయ్య, పోచమ్మ ,గెల్లు పద్మ, కమలమ్మ, కార్యదర్శి సంతోష్ కుమార్, తో పాటు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## రైతులకు సన్న వడ్ల బోనస్ పడడంపై రైతుల్లో హర్షం

ప్రభాతవార్త ఎలిగేడు:



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం సన్నబడ్లకు 500 బోనస్ బ్యాంకు ఖాతాలు జమ కావడంతో మండలంలోని రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ రైతు పండగ జరుపు కున్నారు తాము పండించిన ధాన్యాన్ని మధ్య దళారులకు అమ్ముకోకుండా ప్రభుత్వమే మద్దతు ధర కల్పించి వరి కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేయడం రెండు మూడు రోజుల్లో దాన్యం డబ్బులు తమ ఖాతాల్లో జమ కావడంతో రైతుల కళ్ళల్లో ఆనందం వ్యక్తం అవుతుంది శనివారం ఎలిగేడు రైతు వేదిక ఎలిగేడు సింగిల్ విండో కార్యాలయంలో రైతు పండుగ నిర్వహించారు ఎలిగేడు మండల కేంద్రం లలిత పల్లె గ్రామానికి చెందిన పలుమారి రమేష్ అనే రైతు 477 క్వింటాళ్ల సన్న వడ్లను పండించి ప్రభుత్వం సన్న వడ్లు పండించిన రైతులకు బోనస్ రెండు లక్షల 38వేల 6 వందలు తన ఖాతాలో జమ చేయడంపై ఆనందం వ్యక్తం చేశాడు అమరగొండ భూమయ్య అనే రైతు 424 క్వింటాళ్ల సన్నబడ్లను పండించి రెండు లక్షల 12 వేల రెండు వందల బోనస్ తన ఖాతాలో జమాయినట్లు రైతు తెలిపారు మండలంలో 639 మంది రైతులకు రెండు కోట్ల 56 లక్షల 63 వేల 6 వందల రూపాయలు రైతుల ఖాతాలో బోనస్ జమ అయినట్లు ఏవో ఉమాపతి తెలిపారు

## మాలల సింహగర్జనలో పాల్గొని మాలల ఐక్యతను చాటుదాం

### -మాజీ ఎంపీపీ రాచమల్ల సురేష్

మెట్‌పల్లి అర్బన్ ప్రభాతవార్త:

ఆదర్శ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాజీ ఎంపీపీ రాచమల్ల సురేష్ మాలల సింహగర్జన డిసెంబర్ 1న సికింద్రాబాద్ జింఖానా మైదానంలో జరిగే మాలల సింహ గర్జనకు అందరూ స్వచ్ఛందంగా కదలి రావాలని శనివారం ప్రకటనలో కోరారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మంది మాలలు ఉన్నారని మన ఐక్యత చాటుకోవడానికి ఈ సింహ గర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఎవరికి వారు సొంత నిధులతో నేడు జరగబోయే సభ ప్రాంగణానికి చేరుకోవాలని వారు కోరారు ఈ మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని ప్రతి ఒక్క మాల సంఘ సభ్యులకు విజ్ఞప్తి చేశారు




## రైతు పండుగ కార్యక్రమం వీక్షించిన రైతులు

మల్లాపూర్,ప్రభాతవార్త :



మండల కేంద్రంలో శనివారం జరిగిన మహబూబ్నగర్ లోని సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రసంగాన్ని గ్రామ రైతులు వ్యవసాయ శాఖ అధికారులు అలాగే మార్కెట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ముఖ్యమంత్రి ప్రసంగాన్ని దృశ్య మాధ్యమం ద్వారా వీక్షించారు. అలాగే ముఖ్యమంత్రి గారు రైతులకు ఇచ్చిన పూర్తిస్థాయి రెండు లక్షల రుణమాఫీ అలాగే సన్నాలకు 500 రూపాయల బోనస్ మరియు అనేకమైన రైతు సంక్షేమ కార్యక్రమాలను వీక్షించారు ఈ కార్యక్రమంలో అగ్రికల్చరల్ ఈవో లావణ్య గారితో జగిత్యాల జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జలపతి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు , రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు పండుగ సంబరాలు

ఇబ్రహీంపట్నం, ప్రభాత వార్త :



రైతు పండగ సంబరాలు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి యొక్క ప్రసంగాన్ని మహబూబ్నగర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇబ్రహీంపట్నం రైతు వేదిక నందు మండల వివిధ గ్రామాల రైతులు వినడం జరిగినది. ఈ కార్యక్రమంలో కోరుట్ల కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బొరిగం రాజు, మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ ఏఈవో లు వినోద్, సాగర్, రావళిక, నవితా, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మండలంలో నర్సింగరావు పర్యటన

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో, వర్షకొండ గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పరిశీలించారు. అనంతరం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలని ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని, విద్యార్థులకు న్యాయమైన భోజనాన్ని అందించాలని కోరారు. పాఠశాలలో ఎలాంటి సమస్యలు ఉన్నా దృష్టికి తీసుకురావాలని తక్షణమే పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. మండల కేంద్రంలో అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. విడిసి బిల్డింగ్ కోసం స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడా శ్రీకాంత్ రెడ్డి, డబ్బా మాజీ ఉపసర్పంచ్ భూసరాజేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, దేశెట్టి జీవన్, జానశంకర్, డబ్బా మాజీ సర్పంచ్ లింగంపల్లి గంగాధర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దూద్గాం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# పది అంశాలతో సాధారణ కౌన్సిలర్ తీర్మానం

**- చైర్ పర్సన్ జిందం కళ**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**

సిరిసిల్ల పట్టణంలో నీటి సరఫరా నిర్వహణ, సానిటేషన్ మరియు ఇతర పనుల నిర్వహణ నిమిత్తం మొత్తం (5) పనులకు గాను రూ.4.50 లక్షలకు పరిపాలన పరమైన మంజూరి ఇవ్వడం జరిగినది మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశంలో అభివృద్ధి అంశాలపై మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ వార్డులలో సి.సి. రోడ్ల నిర్మాణం మరియు డ్రైనేజిల నిర్మాణం కొరకు మొత్తం 6 పనులకు గాను రూ. 11.50 లక్షలకు పరిపాలన పరమైన మంజూరి ఇవ్వడం జరిగినది అన్నారు. పట్టణంలోని పేద ప్రజల కుటుంబ సభ్యులలో మరణించిన వారికి ఉచితంగా పాడే ఏర్పాటు



చేయుటకు గాను స్టీల్ మెటల్ తో పాడే ఏర్పాటు కొరకు రూ. 1.00 లక్షకు పరిపాలన పరమైన మంజూరి ఇవ్వడం జరిగినది అన్నారు. ఇట్టి సమావేశంలో గౌరవ వార్డు కౌన్సిలర్స్, కోఆప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ కమీషనర్ లావణ్య, టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవన్యూ ఆఫీసర్, మున్సిపల్ ఇంజనీర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొనినారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**తంగళ్ళపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త:**

తంగళ్ళపల్లి మండలం, పద్మ నగర్ గ్రామంలో మార్నింగ్ వాక్ కు వెళ్లి సైకిల్ పై తిరిగి ఇంటికి వస్తుండగా నాగిశెట్టి ప్రసాద్(36సం /లు) అనే వ్యక్తిని గుర్తుతెలియని స్విఫ్ట్ వైట్ కలర్ కారు అతివేగంగా వెనుక నుండి ఢీ కొట్టిన సంఘటనలో మృతి చెందాడు. ఈ ప్రమాదంలో అతనికి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు క్షతగాత్రుని ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు వెల్లడించారు. మృతుని భార్య నాగిశెట్టి మీనాక్షి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదానికి కారణమైన కారు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ప్రమాదం జరగడానికి కొద్ది నిమిషాల ముందే మార్నింగ్ వాక్ లో సెల్ఫీ వీడియో తీసుకుంటూ మిత్రులతో మాట్లాడి అంతలోనే అతడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబీకులు కన్నీరు, మున్నిరుగా విలపిస్తున్నారు.

## హోటళ్లు, దాబాలపై పోలీసుల దాడి

**తంగళ్ళపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త:**



తంగళ్ళపల్లి మండలంలో ని పలు గ్రామాలలో హోటల్లు, దాబలపై పోలీ సులు ఆకస్మిక దాడి చేశారు. చట్ట వ్యతిరేకంగా సెట్టింగులు పెట్టి మద్యం అమ్ముతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న అంబటి రాములు చంద్రగిరి అనిల్ నందగిరి దేవయ్య అనువారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద వున్న సుమారు 12 వేల రూపాయల విలువగల మధ్యన్ని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశారు. మండలంలో అక్రమంగా సిట్టింగ్లు పెట్టి మద్యం విక్రయించి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బి.రామ్మోహన్ తెలిపారు.

## ఓదెలలో ఎమ్మెల్యే వివేక్ జన్మదిన వేడుకలు

**ఓదెల ప్రభాత వార్త**

ఓదెల మండలం కొలనూర్, మడక లో పెద్దపల్లి మాజీ ఎంపీ ,చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కొలనూర్ రైల్వే గేట్ దగ్గర తెలంగాణ ఉద్యమ నాయకులు పెద్దపల్లి మాజీ ఎంపీ చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసినారు అదేవిధంగా మడక ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా స్కూల్ పిల్లలకు స్వీట్లు పంపిణీ చేసినారు ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో ముందుండి కొట్లాడారని పార్లమెంట్లో తెలంగాణ బిల్ పాస్ చేయడానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని కోరుకున్నారు... ఈ కార్యక్రమంలో మడక మాజీ ఎంపిటిసి ఆవుల ముత్తయ్య పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గోశిక రాజేశం పేరవేణి రవి కొమురయ్య మొగిలి కాంగ్రెస్ నాయకులు గాజుల శివశంకర్ ,మాటురి శ్రీనువాస్ , బండారి ఐలయ్య , కందుల అశోక , సుధాకర్ రెడ్డి ,గడ్డం రాజకుమార్ , కర్క మోహన్ రెడ్డి , శీలం మల్లారెడ్డి ,మేర శంకరయ్య , మకోటి ఓదెలు , శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు...



## నేత్రదానం చేసి స్ఫూర్తిగా నిలిచిన కుటుంబ సభ్యులు

**ఓదెల ప్రభాత వార్త**



ఓదెల మండల కేంద్రానికి చెందిన క్యాతం సత్యనారాయణ (భారత్ గ్యాస్) తన తల్లి లక్ష్మీ అందరితో కలిమిడిగా ఉంటూ అందరి మన్ననలు పొందారు. లక్ష్మి గుండె పోటుతో శనివారం మృతి చెందగా, తన నేత్రాలను ఇద్దరి అంధులకు దానం చేసి వారికి వెలుగులు ప్రసాదించి.. మరణంలో కూడా అందరికీ స్ఫూర్తిని చాటుకున్నారు అదేవిధంగా చింతం సమ్మయ్య మరణించగా వారి నేత్రాలను దానం చేసి ఇద్దరికి చూపును ప్రసాదించినారు మృతుల కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి మేర్గు భీష్మాచారి ఆధ్వర్యంలో మృతుల నేత్రాలను సేకరించిన టెక్నీషియన్ గాజుల సతీష్ హైదరాబాద్ లోని ఐ ఇనిస్ట్యూట్ కు తరలించారు. లక్ష్మి నేత్రాలను దానం చేసిన , కొడుకులు, కోడండ్లు సత్యనారాయణ స్వరూప రవీందర్ చంద్రకళ. కూతురు ఎలగం పద్మ మల్లయ్య అలాగే సమ్మయ్య కుటుంబ సభ్యులు భార్య రాజవ్వ కుమారుడు కోడలు నాగరాజు నీరజ మనుమలు అక్షింత వర్మ అద్విత్ వర్మ సహకరించిన వారికి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సీహెచ్. లింగమూర్తి, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణా రెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, జాతీయ కార్యదర్శి మేర్గు భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు మండల కార్యదర్శి మల్లేశ క్యాతంవెంకటేశ్వర్లు.డా" వెంకటేశ్వర్లు.మెర్గు. సారంగం అభినందనలు తెలిపి మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి రూ. 20 వేలు సాయం

**ధర్మపురి ప్రభాతవార్త:**



ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన ఈదునూరి వేణుగోపాల్ కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రూ. 20 వేలు సాయం అందించారు. వైద్య ఖర్చులకు వేణుగోపాల్ కుటుంబం ఇబ్బందులు పడుతుండగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆస్పత్రి వైద్యులతో మాట్లాడంతో పాటు రూ. 10 వేలు సాయం అందించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పంపించారు. సదరు నాయకులు మరో రూ. 10 వేలు కలిపి బాధితుడి కుటుంబ సభ్యులకు రూ.20 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, చిలుముల లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## సిద్ధార్థ పాఠశాలలో ఎల్లో డే వేడుకలు

**తంగళ్ళపల్లి, నవంబర్ 30 ప్రభాత వార్త:**

తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలోని శ్రీ సిద్దార్థ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఎల్లో డే వేడుకలను ఘనంగా జరుపు కున్నారు. ఇందులో ఎల్లో కలర్ లో వుండే వస్తువులను పిల్లలకి అలంక రించి వాటికి గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ ఎరవెల్లి రాజనర్సు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

## సెక్టార్ 3 పాఠశాలను సందర్శించిన జిఎం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**

యైటింక్లయిన్‌కాలనీలోని సెక్టార్ 3 సింగరేణి పాఠశాలను జిఎం ఇఇ అండ్ సిఎస్ఆర్ కార్పొరేట్ కొత్తగూడెం బెర్నాడేట్ నిఖోలస్ శనివారం సందర్శించారు. పాఠశాలలో సిబిఎస్ఇ విద్యకు సంబంధించి పనుల పురోగతి, పాఠశాల భవనం, అభివృద్ధి పనులను పరిశీలించి, త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సిబిఎస్ఇ విద్యకు సంబంధించి నాణ్యత ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని, నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. వారి వెంట డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి, పాఠశాల కరస్పాండెంట్ ఎస్.అనిల్ కుమార్, డిజిఎం సివిల్ ధనుంజయ్, పాఠశాల హెడ్ మాస్టర్ ఎన్.సుందర్ రావు, జెఇ సివిల్ రాధాకృష్ణ తదితరులున్నారు.





## కేటీఆర్ ప్రధాన అనుచరుడు అరెస్ట్

**- బిఆర్ఎస్ వర్గంలో కలకాలం రేపిన ఘటన**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రధాన అనుచరుడు బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొల్లి రామ్మోహన్ శనివారం పోలీసులు అరెస్టు చేశారు. బిఆర్ఎస్ పార్టీ వర్గంలో కలకలం రేపింది. ఈ సందర్భంగా సి.ఐ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలోని సర్దాపూర్ శివారులో గల ప్రభుత్వ అసైన్డ్ భూములను రెవిన్యూ అధికారుల సహాయంతో సిరిసిల్ల పట్టణానికి చెందిన బొల్లి రామ్మోహన్ 48 సం లు, తన పేరున అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. తప్పుడు నెంబర్ తో మ్యూటేషన్ చేసుకొని, నాలా కన్వర్షన్ చేసి దానిలో అక్రమ వ్యాపారం చేస్తూ అక్రమంగా సంపాదించడం జరిగిందన్నారు. ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నాడని గుగిల్లా వేణు తహసిల్దార్ ని సెక్షన్ సూపరిండెంట్ గారి పిర్యాదు మేరకు సిరిసిల్ల పట్టణంలో రామ్మోహన్ పై కేసు నమోదు చేసి కోర్టు లో హాజరు పర్చగా 15 రోజుల రిమాండ్ విధించినట్లు సిరిసిల్ల పట్టణ సి.ఐ కృష్ణ తెలిపారు. అప్పటి వేములవాడ ఆర్డీవో లు, తహశీల్దార్ లు, సిరిసిల్ల జుళివీ లు బొల్లి రామ్మోహన్ తో కుమ్మక్కై ప్రభుత్వ అసైన్డ్ భూములను అక్రమ రిజిస్ట్రేషన్ సహకరించిన వీరిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని పట్టణ సి.ఐ తెలిపారు.

## కొదురుపాకలో రైతు పండుగ వేడుకలు

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**



బోయినిపల్లి మండలం కొదురుపాక రైతు వేదికలో శనివారం మహబూబ్ నగర్ జిల్లాలో సిఎం రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ రైతు పండుగ కార్యక్రమాన్ని కొదురుపాక రైతు వేదికలో విసి యూనిట్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయబడింది. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ఒక్క సంవత్సరంలోనే రైతుల కొరకు రుణమాఫీ, రైతు పెట్టుబడి సాయం, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోళ్ళు, సన్న వడ్లకు బోనస్ మొదలగు వాటికి రూ. 54,280 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి రైతులు, మండల వ్యవసాయ అధికారి ప్రణీత, ఏఈవో లు రవళి, శ్రీదేవి, అనూష, మండల అధ్యక్షులు వెన్నెల రమణా రెడ్డి, ఏఎంసి చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మండల సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగుల కనకయ్య, మాజీ జడ్పిటిసి పులి లక్ష్మిపతి గౌడ్, డైరెక్టర్లు గంగిపల్లి లచ్చయ్య, అద్దంకి రమేష్, మహమ్మద్ యూసుఫ్, ప్రజా ప్రతినిధులు బొలుమల శంకర్, సింగిరెడ్డి బాలమల్లు, నాగుల వంశీ గౌడ్, సహకార సంఘాల సిఈవో లు మొదలగు వారు హాజరయ్యారు.

## రైతు వేదికలు రైతు పండుగ కార్యక్రమం

**ప్రభాతవార్త ఎలిగేడు :**



ఎలిగేడు మండల కేంద్రం లోని రైతు వేదికలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్నగర్ లో నిర్వహించిన రైతు పండుగ కార్యక్రమాన్ని ప్రత్యేక ప్రసారం వీడియో సందేశాన్ని రైతులు వీక్షించినట్లు పెద్దపెల్లి ఏడిఏ కాంతారావు తెలిపారు ఎలిగేడు మండలంలో 2882 రైతులకు 21 కోట్ల 57 లక్షల రూపాయలు రైతుల ఖాతాల్లో జమైనట్లు వ్యవసాయ అధికారి ఉమాపతి తెలిపారు వరి కొనుగోలు కేంద్రాల ద్వారా ఒక లక్ష 14 వేల 695 క్వింటాళ్ల సన్నబడ్లు 29 వేల 111 క్వింటాళ్ల దొడ్డు వడ్లు కొనుగోలు చేశామన్నారు 769 మంది రైతులకు రెండు కోట్ల 99 లక్షల 64 వేల ఎనిమిది వందల రూపాయలు సన్న వడ్ల బోనస్ రైతుల ఖాతాలో జమైందన్నారు ఈ కార్యక్ర మంలో ఏఈవోలు సురేష్ గణేష్ నరేష్ లతో పాటు రైతులు పాల్గొన్నారు

# సంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..

## లగిశెట్టి వృద్ధాశ్రమం సందర్శన..

*తంగళ్ళపల్లి,నవంబర్ 30,ప్రభాతవార్త..*

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని సంతోషిమాత ఆలయాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి లు సందర్శించి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.లగిశెట్టి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నడుస్తున్న వృద్ధాశ్రమంలో వృద్ధులను ప్రభుత్వ విప్ ఆత్మీయంగా పలుకరించి,వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,ఏం సి చైర్ పర్సన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి,వైస్ చైర్మన్ నేరెళ్ళ నరసింగం గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తిరుపతిరెడ్డి,ఆరెపల్లి బాలు, పరుశరాములు,రాములు,శ్రీనివాస్ రెడ్డి,నాయకులు లింగాల భూపతి, పుర్మాని రాంలింగారెడ్డి,సంగీతం శ్రీనివాస్,గడ్డం నరసయ్య,సూర దేవరాజు,మునిగల రాజు,పెద్దూరు తిరుపతి,గుగ్గిల శ్రీకాంత్,వైద్య శివప్రసాద్,జూపల్లి రాజేశ్వరరావు,పొన్నం లక్ష్మణ్, మందాటి తిరుపతి యాదవ్, సత్తు శ్రీనివాస్ రెడ్డి,మోర రాజు,కటకం రాజు, కొత్త రవీందర్,గుగ్గిల భరత్,చోటు,ఎగుర్ల ప్రశాంత్,మోర లక్ష్మ రాజం,మిరల శ్రీనివాస్ యాదవ్,సామల గణేష్,రెడ్డి పరశురాములు,జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత,మండల మహిళా అధ్యక్షురాలు హారిక రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..





## వ్యవసాయాన్ని పండగలా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- రైతు పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్, కలెక్టర్**

వేములవాడ, ప్రభాతవార్త.

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అనేక చర్యలు చేపట్టి వ్యవసాయాన్ని పండగలా మార్చిందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రైతు పండగ కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ నుంచి నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించగా,



వీడియో కాన్ఫరెన్స్ లో వేములవాడ పరిధిలోని హనుమాజీపేట రైతు వేదిక నుంచి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు సిఎం ప్రసంగాన్ని వీక్షించారు. అనంతరం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో సాగు, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. దాదాపు 21వేల కోట్ల రైతుల రుణాన్ని మాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధరతో వరి ధాన్యం సేకరిస్తుందని, రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు పడేలా చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. సన్నరకం ధాన్యం సాగు చేసిన రైతులకు అదనంగా 500 రూపాయలు క్వింటాల్‌కు అందజేస్తుందని తెలిపారు. సిసిఐ ఆధ్వర్యంలో జిల్లాలో ఐదు పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధర అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. వర్షాలతో నష్టపోయిన రైతులకు కూడా పరిహారం అందజేసిందని తెలిపారు. వారి వెంట ఆర్డీఓ రాజేశ్వర్, జిల్లా వ్యవసాయాధికారి అఫ్జల్ బేగం, అధికారులు, రైతులు, రైతు సంఘం నాయకులున్నారు.

## సిఎం పర్యటనకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో రివ్యూ**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

డిసెంబర్ 4న జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో డిసెంబర్ 4న జరిగే ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌లు వేణు, జె.అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో సుమారు 9500 మంది అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ ఉంటుందని, సింగరేణి పరిధిలో కూడా నూతనంగా నియమించిన అభ్యర్థులకు నియామక పత్రాల పంపిణీ చేయాలని కలెక్టర్ తెలిపారు. సమీకృత జిల్లా కలెక్టరట్‌లో హెలీ ప్యాడ్ ఏర్పాటు చేయాలని, ఇక్కడ నుంచి బహిరంగ సభ నిర్వహణ స్థలానికి చేరుకునేందుకు ప్రొటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రి క్వానాయ్ సిద్ధం చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో రోడ్డు భవనాల శాఖ ద్వారా 266 కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా 66కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు, 10 కోట్లు వెహికిల్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు, 26 కోట్లు నర్సింగ్ కళాశాల, 10 కోట్లు శాతావాహన కళాశాల అకాడమిక్ బ్లాక్ నిర్మాణ పనుల శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమాలుంటాయని తెలిపారు. సిఎం కార్యక్రమానికి విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు అందజేయాలనిసూచించారు. సిఎం సభకు వచ్చే ప్రజలు, అభ్యర్థులు, రైతులు, వివిధ వర్గాల ప్రజలకు అవసరమైన తాగునీరు, మజ్జి ప్యాకెట్లు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. సిఎం సభ నేపథ్యంలో అధిక సంఖ్యలో వాహనాల పార్కింగ్ కొరకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.




## కొనసాగుతున్న డాటా నమోదు

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహశీల్దార్ నిజాముద్దీన్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో ఆధ్వర్యంలో సమగ్ర కుటుంబ సర్వే డాటా ముమ్మరంగా కొనసాగుతుంది. సుమారు 26 గ్రామాల్లో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధీతో కుల సర్వేను ఆయా గ్రామాల్లోని ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక అధికారుల సమక్షంలో సర్వే నిర్వహించారు. ఆ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన సర్వే నివేదికను పూర్తి చేయాలనే ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారుల పర్యవేక్షణలో డాటా నమోదు వేగవంతంగా కొనసాగుతుంది.



## బాధతో వచ్చే వారికి భరోసా ఇచ్చేలా పని చేయాలి

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**- నూతన సివిల్ కానిస్టేబుల్స్‌కు నియామకపు పత్రాలు**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.*

పోలీస్ స్టేషన్ బాధతో వచ్చే వారికి భరోసా ఇచ్చేలా విధులు నిర్వహించాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి పోలీసు శాఖకు ఎంపికైన 392 మంది వివిధ పోలీస్ శిక్షణ కేంద్రాలకు శిక్షణకు వెళ్లి 9 నెలల శిక్షణ పూర్తి చేసుకొని కమిషనరేట్ కార్యాలయంకు శనివారం రాగా, నూతన సివిల్ కానిస్టేబుల్స్‌కు సిపి నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీసులు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయాలని, పోలీసింగ్ ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ క్రమశిక్షణ, నిబద్ధతతో పని చేసి, పోలీస్ వ్యవస్థకు, కమిషనరేట్‌కు, తెలంగాణ పోలీస్‌కు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, ఎఆర్ ఎసిపి సుందర్ రావు, ఎఓ అశోక్ కుమార్, ఆర్ఐలు దామోదర్, మల్లేశం, వామనమూర్తి, శ్రీనివాస్, సూపరింటెంట్లు ఇంద్రసేనా రెడ్డి, మనోజ్ కుమార్, సంధ్య, ఇన్‌స్పెక్టర్, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.



## పోలీసు శాఖలో పదవీ విరమణ ఉద్యోగానికే... వ్యక్తిత్వానికి కాదు

**- రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త.*

పోలీసు శాఖలో పదవీ విరమణ ఉద్యోగానికే... వ్యక్తిత్వానికి కాదని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన ఎస్ఐ ఫరీద్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పదవీ విరమణ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కిమషనర్ ఎం.శ్రీనివాస్ పాల్గొని పదవీ విరమణ పొందిన ఎస్ఐని, ఆయన కుటుంబ సభ్యులతో కలిసి శాలువా, పూలమాలలు వేసి, సత్కరించి, జ్ఞాపిక అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ గతంలో పోలీసు వ్యవస్థ అత్యంత క్లిష్ట పరిస్థితుల నందు విధులు నిర్వర్తించి ప్రస్తుతం పోలీసు వ్యవస్థ ప్రశాంతంగా ఉండటానికి గల కారణమైన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. సుదీర్ఘ కాలం పాటు పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్నందుకు ప్రతీ ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని, పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు, సిబ్బంది ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు, ఎఆర్ సుందర్, ఎఓ అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్‌లు దామోదర్, వామన మూర్తి, శ్రీనివాస్, మల్లేశం, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు బోర్లకుంట పోచలింగం తదితరులున్నారు.



# విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి

## బాలల వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభోత్సవంలో కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్,ప్రభాత వార్త:

విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కొత్తపల్లి(హవేలీ)లోని సెంట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం నుంచి డిసెంబర్ 2 వరకు నిర్వహిస్తున్న 52వ బాలల జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించి మాట్లాడారు. ప్రశ్నించడం అనేది విద్యార్థి దశలోనే అవలంబించుకున్నట్లయితే ఎన్నో శాస్త్రీయ ఆలోచనలకు, నూతన ఆవిష్కరణలకు, అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థులు సరైన సమాధానం చెప్పినప్పుడు ఆ విద్యార్థిని మెచ్చుకోవడమే కాకుండా, సరైన సమాధానం చెప్పని పిల్లలను కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. అలా ప్రోత్సహించినప్పుడే విద్యార్థి కొత్త ఆలోచనలకు, ఆవిష్కరణలకు అలవాటు పడతాడని తెలిపారు. ఏ విద్యార్థినీ నిరుత్సాహపరచకూడదని, ప్రతి విద్యార్థి తన భావాన్ని నిర్భయంగా వ్యక్తపరిచే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని కోరారు. ప్రఖ్యాత శాస్త్రవేత్తలు అందరూ కూడా భిన్నమైన సామాజిక పరిస్థితుల నుండి వచ్చిన వారేనని తెలిపారు. వారు చిన్నప్పటి నుండే భిన్నంగా ఆలోచించడం, అన్వేషించడం, దానికి పరిష్కారం కనుగొనే విధంగా ముందుకు సాగడం అలవర్చుకున్నారని తెలిపారు. పిల్లల్లో ఆలోచన జ్ఞానాన్ని పెంపొందింపజేయాల్సిన అవసరం ఉందన్నారు.కేవలం బట్టి పట్టడమే కాదు చదివిన దాన్ని అర్థం చేసుకొని దానిని వ్యక్తీకరించగలిగే నేర్పు విద్యార్థి సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.. నేటి విద్యాబోధనలో చదివిన దాన్ని అర్థం చేసుకోవడం, అర్థం చేసుకున్న దాన్ని వ్యక్తీకరించడం, ఆలోచనలను స్వేచ్ఛగా ప్రకటించడం అనే మౌలిక సూత్రాలను విద్యార్థుల్లో పెంపొందింప చేయాలని వారు కోరారు. చిన్న చిన్న ఆవిష్కరణలే అంతుబట్టని పెద్ద పెద్ద విషయాలకు పరిష్కారాన్ని కనుగొంటాయన్నారు.ప్రతిదీ అతి ముఖ్యమైన ఆవిష్కరణగానే భావించి వారిని ప్రోత్సహించాలని సూచించారు. అంతేకాకుండా విద్యార్థులందరూ వారు తెచ్చిన ఎగ్జిబిట్ కు మాత్రమే పరిమితం కాకుండా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులందరి ఎగ్జిబిట్స్ అన్ని చూసి నేర్చుకోవాలని తెలిపారు.అనంతరం శాసనమండలి సభ్యుడు కూర రఘోత్తమ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచం అజ్ఞానంలో మగ్గినప్పుడు భారతదేశం ప్రపంచానికి వెలుగులు నింపిందన్నారు.. వేల సంవత్సరాల క్రితమే భారతదేశం శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ముందుకెళుతోందని అన్నారు. కొత్త కొత్త ఆవిష్కరణలన్నింటికీ మూలం భారతదేశమేనని వారు తెలిపారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అవలంబించుకొని నూతన ఆవిష్కరణల వైపు వాళ్ళ మేధస్సును వినియోగించాలని, సైన్స్ అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు పాలనాధికారి ప్రఫుల్ దేశాయ్, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, సెయింట్ జార్జ్ పాఠశాల చైర్మన్ ఫాతిమారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి చాడ జయపాల్ రెడ్డి,డి.సి.ఇ.బి సెక్రటరీ మారం స్వదేశీ కుమార్, ఎస్ ఆర్ ఆర్ కళాశాల ప్రిన్సిపల్ కల్వకుంట్ల రామకృష్ణ, కౌన్సిలర్ వేణుగోపాల్, మహ్మద్ అజీం, భగవంతయ్య, ఏనుగు ప్రభాకర్ రావు ,కర్ర అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## సోనియా గాంధీ కృషితోనే రాష్ట్రం సిద్ధించింది

### అధికారం కోల్పోయిన ఉనికిని చాటుకునేందుకే దీక్షా దివాస్

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్రాన్ని రేయింబవళ్లు తేడా లేకుండా దోపిడీ చేసిన కల్వకుంట్ల కుటుంబానికి, బీఆర్ఎస్ నేతలకు తెలంగాణ అస్తిత్వం పై మాట్లాడే నైతిక హక్కు లేదని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు.శనివారం నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి మాట్లాడారు ...అలుగునూరులో కేటీఆర్ మాట్లాడిన మాటలు వింటే ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినప్పటికీ అహంకారం తగ్గలేదనేది స్పష్టంగా కనపడుతుందన్నారు. సోనియా గాంధీ ఆనాడు కరీంనగర్ సభలో ఇచ్చిన మాటకు కట్టుబడి అనేక ఇబ్బందులను అధిగమించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తే,పార్లమెంట్ లో యుపిఎ ప్రభుత్వం తెలంగాణ బిల్లు ప్రవేశ పెట్టే సమయంలో కేసిఆర్ ఎక్కడున్నాడని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు.కేసీఆర్ దొంగ దీక్షతో తెలంగాణ ఏర్పడిందని అనడం విడ్డూరంగా ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తే,గడచిన పదేళ్ల కేసిఆర్ కుటుంబం గడీలపాలనతో,భావితరాలకు లక్షల కోట్ల అప్పులు మిగిల్చిందిని ఆరోపించారు. కేటీఆర్ అసలు పేరు అజయ్ రావు ఉండగా రాజకీయ లబ్ధి కోసం ఎన్టీఆర్ మెప్పు కోసం కేసిఆర్ నీపేరు తారక రామారావు అని మార్చి ఆంధ్రాలో చదివించి అమెరికాకు పంపిస్తే తెలంగాణ ఉద్యమం పేరుతో గోతికాడి నక్కలా వచ్చి, ఇతరుల సీటును లాక్కొని నాయకుడివై, కరీంనగర్ గడ్డ మీద కొచ్చి నీతులు మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజలు అధికారమిస్తే ఎన్నో కళలుగన్న రాష్ట్రాన్ని బాగుచేయల్సిందిపోయి కుటుంబ పాలనతో ఆర్థిక విధ్వంసం సృష్టించి లక్షల కోట్ల రూపాయలు దండుకుని కేటీఆర్ నీతులు మాట్లాడితే ఎట్లా అని ప్రశ్నించారు.ప్రతిపక్ష నేతగా ప్రజలు బాధ్యత ఇస్తే ప్రభుత్వానికి సూచనలు ఇవ్వాల్సిన ప్రతిపక్ష నాయకుడు ఫామ్ హౌస్ లో పడుకోవడం ఏంటని ప్రశ్నించారు.ఉనికిని చాటుకునేందుకు దీక్ష దివస్ పేరుతో అలుగునూరులో ఒక్క రోజు డ్రామా నడిపారని ప్రజలు వారిని పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు.గడీల పాలనను గద్దె దించి ఏడాది కాలంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయత్వంలో ప్రజా పాలన అందిస్తుంటే చూసి ఓర్వలేక విమర్శిస్తున్నారని పద్ధతి మార్చుకోకపోతే ప్రజలు తరిమికొట్టే రోజు వస్తుందని నరేందర్ రెడ్డి హెచ్చరించారు.ఈ విలేఖరుల సమావేశంలో ఎండి తాజ్,శ్రవణ్ నాయక్,సమద్ నవాబ్,జీడి రమేష్,దన్నాసింగ్,పొరండ్ల రమేష్,కుర్ర పోచయ్య,ఖాజా ఖాన్,శేహెన్ష,అమేర్, అష్రఫ్,సుదర్శన్,మాసుం ఖాన్,బషీర్,హనీఫ్,ఆంజనేయులు, అనిల్ యాదవ్ పాల్గొన్నారు.



## పారమితలో విద్యార్థులు, తల్లిదండ్రులకు క్రీడా పోటీలు

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:

పారమిత ఉన్నత పాఠశాల క్రీడా దినోత్సవ వేడుకల్లో భాగంగా, శనివారం కరీంనగర్ మంకమ్మతోట పారమిత క్రీడా మైదానంలో విద్యార్థులకు, తల్లిదండ్రులకు క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడలలో తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పారమిత పాఠశాలలో ఇటువంటి వినూత్న కార్యాక్రమాలను నిర్వహించడంలో ముందున్నటుందని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయాలను వ్యక్తపరిచారు. క్రీడాపోటీలలో గెలుపొందిన విద్యార్థులు, తల్లిదండ్రులకు పాఠశాల చైర్మెన్ డాక్టర్ ప్రసాద్ రావు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆటలు, పిల్లలకి ఎంతో శక్తిని ఇస్తాయన్నారు.. ఆటలతో పాఠాలు, పాఠాలల్లో ఆటలు, పిల్లల్లో ఆరోగ్యాన్ని, బుద్ధి బలాన్ని పెంచుతాయన్నారు.. పిల్లలలో బ్యాలెన్సింగ్ చాలా మెరుగవుతుంది, నేటి సమాజంలో పిల్లల్లో చదువులతో పాటు, ఆటలు కూడా చాలా అవసరం ప్రతి పిల్లల్లో అవగాహన రావాలన్నారు.. మంచి ఆహ్వార, ఆరోగ్యం పై అవగాహనని పెంపొందించాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్, సమన్వయకర్తలు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## జాతీయ ఎన్.సి.సి క్యాంపుకు ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థులు

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:

విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి దేశభక్తి పట్ల అవగాహన కల్పించడమే కాకుండా సమాజ హితమైన కార్యక్రమాలలో పాల్గొనేందుకు చేయూతనివ్వాలని, వారికి సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి అన్నారు..శనివారం కొత్తపల్లిలోని




అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. విద్యార్థులకు దేశం పట్ల నిర్వర్తించే బాధ్యతలను, వారికున్నటువంటి హక్కులను స్పష్టంగా తెలియపరిచినట్లయితే, సమాజంలో ఇతరులకు సహాయం చేసిన వారవుతారని చెప్పారు.ఎన్.సి.సి. లోని కార్యక్రమాలు చాలా స్ఫూర్తిదాయకమని అన్నారు. పాఠశాల స్థాయిలో విద్యార్థులకు అనుభవజ్ఞులైన సాంఘిక ఉపాధ్యాయులచే శిక్షణ ఇప్పిస్తూ వివిధ విషయాలను సమగ్రంగా తెలియపరుస్తూ సమాజ బాధ్యత వైపు ప్రేరేపిస్తున్నామని చెప్పారు. పాఠశాల స్థాయిలో నిర్వహిస్తున్న ఎన్.సి.సి కార్యకలాపాలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులను వివిధ స్థాయిలలో నిర్వహింపబడే కార్యక్రమాలకు ఎంపిక చేస్తూ దేశానికి భవిష్యత్తుకు అందిస్తున్నామని చెప్పారు.పాఠశాలకు చెందినటువంటి 9వ తరగతి విద్యార్థులు ప్రసన్నకుమార్,బి.సహస్ లు త్వరలో అసెంబ్లీలో నిర్వహించబోయే జాతీయస్థాయి ఎన్.సి.సి క్యాంపుకు ఎంపికవ్వడం చాలా గొప్ప విషయం తెలిపారు.. అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు...

## అచీవర్స్ లో ఘనంగా విద్య వైభవం కార్యక్రమం

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:

కరీంనగర్ కోతిరాంపూర్ లోని అచీవర్స్ యాక్టివ్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ఈ దశలో నేర్చుకోవాల్సిన అంశాలపై విద్యా వైభవం పేరిట ప్రదర్శన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవి సంయుక్తంగా జ్యోతి ప్రజలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తరగతి గదిలో అంకెలు, అక్షరాలు, పద్యాలు, కథలు ఏ రకంగా అభ్యసించారో ప్రదర్శించడం జరిగింది. అందులో విద్యార్థులు ప్రదర్శించిన బోనా లఇతిగాధ, కాలాలు రుతువులు, అక్షరాలు నేర్చుకునే పద్ధతి, రంగులు వాటి విశిష్టత తెలిపే పద్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక విద్యలో విద్యార్థుల అభ్యసన ఎంతో పటిష్టంగా ఉండాలని దాని ద్వారానే విద్యార్థులు ఉన్నత చదువులలో రాణించగలుగుతారని తెలియజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రీ, ప్రైమరీ దశలో ప్రయోగాత్మక విద్యను అందించడం ద్వారా వారిలో చదువుపట్ల ఆసక్తిని పెంపొందించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పాఠశాల సిబ్బంది, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు..



# తండ్రి కష్టానికి ప్రతిఫలం ఆ తనయుడు

## కష్టపడి చదివి కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించిన సంజయ్..

హుజూరాబాద్, ప్రభాతవార్త:

ప్రతి తండ్రి తన కొడుకు ప్రయోజకుడు కావాలని ఎన్నో కలలు కంటూ ఎంత కష్టాన్నైన ఇష్టంగా మార్చుకుని, తన కొడుకును ఉన్నత స్థాయిలో చూడాలనుకుంటాడు. తాను పడ్డ కష్టం తన కుమారుడు పడకూడదని, ఓ తండ్రి కష్టపడి తన కుమారుడిని చదివిస్తే, తండ్రి కొడుకుపై పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తూ.. కష్టపడి చదివి ప్రభుత్వ కొలువు తెచ్చుకున్నాడు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన సుంకరి ఓదెలు, మణెమ్మలకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కష్టపడి ఇద్దరు కుమార్తెలకు వివాహం చేసి అత్తవారింటికి పంపారు. కొడుకు సంజయ్‌ని గొప్పగా చూడాలనుకున్నాడు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా సంజయ్ కూడా చిన్నప్పటి నుండి కష్టపడి చదువుతూ, ప్రభుత్వ కొలువు కోసం ఎదురు చూస్తున్నాడు. కానిస్టేబుల్ నోటిఫికేషన్ రావడంతో 2024 బ్యాచ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. 9 నెలల ట్రైనింగ్ నిమిత్తం తెలంగాణ పోలీస్ ట్రైనింగ్ అకాడమీ అమీన్పూర్ హైదరాబాద్ పూర్తి చేసుకుని, ట్రైనింగ్‌లో బెస్ట్ ఆల్ రౌండర్ అవార్డు విన్నర్‌గా ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా అవార్డు కూడా తీసుకున్నాడు. తమ కష్టానికి ప్రతిఫలాన్ని



అందించిన కొడుకుని చూసి తల్లిదండ్రులు కన్నీటి పర్యాంతమయ్యారు. అనంతరం సంజయ్ మాట్లాడుతూ తన ఎదుగుదల కోసం వారి జీవితాలను త్యాగం చేసిన తన తల్లిదండ్రులను గొప్పగా చూసుకుంటానని, రానున్న రోజుల్లో మరింత కష్టపడి ఇంతకంటే గొప్పగా ఎదిగి తల్లిదండ్రులకు ఏ కష్టం రాకుండా చూసుకుంటానని సంజయ్ అన్నారు. కానిస్టేబుల్ రావడంతో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులంతా సంజయ్‌ని అభినందించారు. నియోజకవర్గంలోని మేధావులు, రాజకీయ వర్గాల నేతలు తండ్రి పడ్డ కష్టానికి ప్రతిఫలం తన తనయుడి ఉద్యోగం అని, సంజయ్‌ను అభినందించారు.

# శివాలయంలో.. మహాఅన్నదానం 300మందికి వస్త్రదానం

జమ్మికుంట, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణం ముక్కోటి దేవాలయాలకు పుట్టినిల్లుగా బాసిల్లుతుంది. జమ్మికుంట పట్టణం దైవ కార్యక్రమాలకు, అన్నదానాలకు అక్షయ పాత్రగా విరాజిల్లుతుంది. అన్ని ఆలయాలలో ఆర్యవైశ్యుల పాత్ర అంత ఇంత అని చెప్పనక్కర్లేదు. దానాలు అంటే ముందు వరుసలో నిలబడేవారు జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్యులు. పట్టణంలోని శివాలయం (విశ్వేశ్వర ఆలయం)లో ఆర్యవైశ్యులు అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో రెండు సంవత్సరాలుగా నిత్యం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 2020-22 కరోనా వ్యాధి కాలంలో ఆర్యవైశ్యుల అన్నదాన కార్యక్రమం మర్చిపోలేనిదిగా పట్టణ ప్రజలు గుర్తిస్తారు. నిత్యం వందలాది మందికి స్థానిక శివాలయంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే శనివారం జమ్మికుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు బచ్చు శివకుమార్ వారి నాన్న బచ్చు రాజవీరు

జ్ఞాపకార్థం, శివకుమార్-ప్రేమలతల ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమం, వస్త్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్స్ సంఘం మాజీ అధ్యక్షులు బచ్చు భాస్కర్, బచ్చు వీరలింగంలు హాజరయ్యారు. అన్నదాన కార్యక్రమం అనంతరం పేదలకు చీరలు, ధోతిలు మూడు వందల మందికి పైగా మహాదానం చేసారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు గందె రఘు, యాంసాని సురేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు. మహాఅన్నదానం,

## మోడల్ స్కూల్ లో మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించిన ఎంపిడివో బాబు

కమలాపూర్, ప్రభాత వార్త:



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మోడల్ స్కూల్ లో మధ్యాహ్న భోజన ఏర్పాట్లను కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అతను పిల్లలకు పౌష్టికాహారం అందించడం యొక్క ప్రాముఖ్యతను వివరించి చెప్పారు. ఆహారాన్ని తయారు చేసి పరిశుభ్రంగా అందించేలా సిబ్బందిని ఆదేశించారు. అనంతరం తన పర్యటనలో గుండె బాబు మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాన్ని కూడా పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత పై ఆరా తీశారు. మెనూ ను ఖచ్చితంగా పాటించాలని, విద్యార్థులకు వేడి వేడిగా తాజాగా ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో ఏపివో రమేష్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అనిత, బాలికల హాస్టల్ ఇంచార్జీ ప్రిన్సిపల్ అర్చన, కేర్ టేకర్ సుమలత, ఏఎన్ఎం రజిత, సిబ్బంది పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించిన ఎంపిడివో బాబు

కమలాపూర్, ప్రభాత వార్త:

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మోడల్ స్కూల్ లో మధ్యాహ్న భోజన ఏర్పాట్లను కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అతను పిల్లలకు పౌష్టికాహారం అందించడం యొక్క ప్రాముఖ్యతను వివరించి చెప్పారు. ఆహారాన్ని తయారు చేసి పరిశుభ్రంగా అందించేలా సిబ్బందిని ఆదేశించారు. అనంతరం తన పర్యటనలో గుండె బాబు మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాన్ని కూడా పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత పై ఆరా తీశారు. మెనూ ను ఖచ్చితంగా పాటించాలని, విద్యార్థులకు వేడి వేడిగా తాజాగా ఉండేలా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీలో ఏపివో రమేష్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అనిత, బాలికల హాస్టల్ ఇంచార్జీ ప్రిన్సిపల్ అర్చన, కేర్ టేకర్ సుమలత, ఏఎన్ఎం రజిత, సిబ్బంది పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

## రైతు పండుగ పై ప్రత్యక్ష ప్రసారం

కమలాపూర్, ప్రభాత వార్త:



ఒకే సంవత్సరంలో వ్యవసాయ రంగానికి రూ. 54 వేల 250 కోట్లు ఖర్చు చేసిన సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లాలో సిఎం రేవంత్ రెడ్డి చేపట్టిన పండుగ సభను కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలోని రైతు వేదికలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి ఓబిసి రాష్ట్ర కార్యదర్శి బాలుపురి కనకరత్నం హాజరయ్యారు. రైతు పండుగ వేడుకలను ఉన్నతాధికారులు ప్రారంభించడంతో కార్యక్రమం ప్రారంభం అయ్యింది. రైతుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహబూబ్ నగర్ లో నిర్వహించిన రైతు పండుగ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలను వీక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి లక్ష్మారెడ్డి, టిపిసిసి ఓబిసి రాష్ట్ర కార్యదర్శి బాలుపురి కనకరత్నం, కమలాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యూస్ఫ్ రాణి రవీందర్, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చరణ్ పటేల్, భిక్షపతి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించకపోతే చర్యలు

### -- రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర రావు

కమలాపూర్, ప్రభాత వార్త:

గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికమైన ఆహారాన్ని అందించి వారి అభివృద్ధికి అధ్యాపక బృందం పనిచేయాలని, లేని యెడల నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర రావు హెచ్చరించారు. కమలాపూర్ లోని మహాత్మ జ్యోతిభాపూలే బిసి సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను ఆకస్మికంగా రాష్ట్ర విద్యాశాఖ కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర రావు తనిఖీ చేశారు. పాఠశాలలోని డైనింగ్ హాల్ కు వెళ్ళి విద్యార్థులు భోజనం చేస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. వంట గది, స్టోర్ రూం, వండిన ఆహార పదార్థాలను, కూరగాయలు, బియ్యం ను నిశితంగా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం మెస్ చార్జీలు పెంచి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు అధ్యాపకుల చేతుల్లోనే ఉందని స్పష్టం చేశారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ డా. రవీందర్, డిప్యూటి వార్డెన్ సరితా బాయి తో విద్యార్థులకు అందించే భోజన మెనూ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మంచి ఆహారం అందించాలని సూచించారు. తాను స్వయంగా భోజనం చేసి బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. తనిఖీల్లో భాగంగా ఆయన వెంట హన్మకొండ జిల్లా డిఈవో వాసంతి, బిసి సంక్షేమ శాఖ డిప్యూటి డైరెక్టర్ రామ్ రెడ్డి, ఐసిడిఎస్ జిల్లా ఉన్నతాధికారి రమాదేవి, ఎంపిడివో బాబు, ఎంఈవో రామ్ కిషన్ రాజు, బిసి సంక్షేమ శాఖ మైనార్టీ సంక్షేమ శాఖ, ఎంపివో రవి, ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



పెద్దపల్లి వార్త

# వాలీబాల్ పోటీలను ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే

**-వాలీబాల్ అసోసియేషన్ టీంను అభినందించిన ఎమ్మెల్యే**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



బాలశక్తి మెగా వారి ఆధ్వర్యంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల సౌజన్యంతో మండలం లోని గర్రెపల్లి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9,10 వ తరగతుల విద్యార్థులకు వాలీబాల్ పోటీలను స్థానిక నాయకులతో కలిసి శనివారం ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు, క్రీడాకారులు నైపుణ్యత పై దృష్టి పెట్టి రాణించాలన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు, మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడా రంగానికి బడ్జెట్లో అధిక నిధులను కేటాయించడం జరిగిందన్నారు. అలాగే ఒలంపిక్స్ లో, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ ఖ్యాతిని క్రీడారంగంలో చాటేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని చెప్పారు. సుల్తానాబాద్ మండలం క్రీడలకు పుట్టినిల్లు అని, గర్రెపల్లి లో వాలీబాల్ క్రీడలను నిర్వహించడం అభినందనీయమని, తమకెంతో గర్వకారణమని, వాలీబాల్ అసోసియేషన్ టీం ను అభినందించారు ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడాకారులకు తాను ఎప్పుడు అండగా ఉంటానని, వారికి తగిన ప్రోత్సాహం అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు, వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు జూపల్లి తిరుమల్ రావు, వాలీబాల్ జాతీయ క్రీడాకారుడు కన్నా రమేష్, ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**- అదనపు కలెక్టర్ డి. వేణు**

పెద్దపల్లి రూరల్ ప్రభాతవార్త:

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం 17 తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ పెద్దపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండలంలోని పెద్ద బొంకూర్, కొత్తపల్లి గ్రామాలలో లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం 17 రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించే లా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ



పూర్తి చేయాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. ఆయన వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో కార్మిక శాఖ అధికారిని నియమించాలి

**-సిఐటియు జిల్లా కార్యదర్శి ముత్యంరావు**

పెద్దపల్లి ప్రభాతవార్త:



పెద్దపల్లి జిల్లాలో కార్మిక శాఖ అధికారిని నియమించాలని సిఐటియు కార్యదర్శి ముత్యం రావు అన్నారు పెద్దపల్లి జిల్లా ఏర్పడి 8 ఏళ్ళ గడుస్తున్నా కానీ ఇంతవరకు కార్మిక శాఖ అధికారిని నియమించకపోవడం తో కార్మికులు తమ సమస్యల పరిష్కారం కొరకు కరీంనగర్ వెళ్ళవలసి వస్తుందన్నారు. డిసెంబర్ 4న జిల్లా పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి జిల్లాలోని కార్మికుల సమస్యల పరిష్కారానికి నిర్దిష్టమైన ప్రకటనలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఐదేళ్ల కింద రామగుండం లో వంద పడకల సూపర్ స్పెషాలిటీ ఈఎస్ఐ హాస్పిటల్ మంజూరు అయ్యిందని, కానీ నేటి వరకు దాని నిర్మాణం ప్రారంభించలేదన్నారు. జిల్లాలో కొత్తగా నెలకొల్పుతున్న పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి కల్పించాలన్నారు. ఈ సమావేశంలో బిక్షపతి, రామాచారి, రవీందర్, గణేష్, నాగ మణి, లక్ష్మారెడ్డి, కాజా, వెంకటస్వామి పాల్గొన్నారు

## మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

**-నేడు మాలల చలో హైదరాబాద్**

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:



మాలల సింహ గర్జన సభ పోస్టర్‌ను శనివారం మాల సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో నేడు డిసెంబర్ 1 మధ్యాహ్నం 12 గంటలకు హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహగర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాల సంఘం నాయకులు కోరారు. సింహగర్జన సభకు ప్రతి మాలలు ప్రతీ ఒక్కరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులు, విద్యార్థులు, కార్మికులు, వ్యాపారులు, న్యాయవాదులు, డాక్టర్లు, ఇంజనీర్లు, జర్నలిస్టులు రాష్ట్రంలోని మాలలను ఐక్యం చేసి సభకు తరలి వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో కన్వీనర్, కరీంనగర్ జిల్లా ఇంఛార్జి నల్లాల కనకరాజు, కరీంనగర్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ దాసరి దశరథం నాయకత్వంలో పెద్దపల్లి జిల్లా 150 బస్సుల ద్వారా మాలలను తరలిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎరుకల రమేష్, సుదమల్ల అమ్రేష్, కారంగుల రమేష్, పెద్దపల్లి జిల్లా మాల సంఘం అధ్యక్షులు పోతుల వెంకటేష్, ఉపాధ్యక్షులు మద్దెల శీను, మద్దెల రాజయ్య, తదితులు పాల్గొన్నారు.

## సుల్తాన్పూర్‌లో పౌర హక్కుల దినోత్సవం


ప్రభాతవార్త ఎలిగేడు



గ్రామాల్లో మేము ఎక్కువ మీరు తక్కువ అనే వివక్ష చూపకుండా ప్రతి ఒక్కరూ సమాన భావంతో ఉండాలని ఎలిగేడు డిప్యూటీ తహసిల్దార్ కిరణ్ కుమార్ అన్నారు శనివారం ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు ఎస్సీ కాలనీవాసులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామంలో ఎవరైనా వివక్ష చూపుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు వివక్ష చూపితే చట్టం ప్రకారం కఠిన చర్యలు ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భాస్కర్ సిఆర్పి లక్ష్మీనారాయణ కాలనీవాసులు పాల్గొన్నారు.

## మల్లన్న సన్నిధిలో ఎమ్మెల్యే వివేక్ జన్మదిన వేడుకలు

ఓదెల ప్రభాత వార్త:



పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం సతీష్ ఆధ్వర్యంలో ఓదెల మల్లికార్జున స్వామి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దపల్లి మాజీ ఓపీ చెన్నూరు ఓలితి వివేక్ పుట్టిన రోజు సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ఆయు రారోగ్యాలతో వుండాలని ప్రజలకు మరిన్ని సేవలందించి ఉన్నత పదవులు పొందాలని స్వామివారిని కోరారు అనంతరం కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్,పల్కల సాగర్ రెడ్డి,లక్ష్మారెడ్డి, మనీష్, శేఖర్, చంద్రయ్య ,పవన్,తదితరులు పాల్గొన్నారు.

## సెప్టో బాల్ జాతీయ స్థాయి పోటీలకు గాయత్రి విద్యార్థుల ఎంపిక

పెద్దపల్లి టౌన్ ప్రభాతవార్త:



సెప్టోబాల్ జాతీయస్థాయి పోటీలకు గాయత్రి పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు విద్యాసంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ తెలిపారు. అక్టోబర్ 20 న జగిత్యాలలో నిర్వహించిన స్టేట్ టీమ్ బాయ్స్ అండ్ గర్ల్స్ సెలెక్షన్స్ ట్రయల్స్ లో పెద్దపల్లి గాయత్రి విద్యానికేతన్ కి చెందిన విద్యార్థినులు అల్లెంకి మహాలక్ష్మి, కర్ర రుహిక, భూక్యా గీతిక, పెద్ది వెంకట్ మాధవ్ ,అచ్చ లాస్య ప్రియ, భూక్యా నందిని లు అద్భుత ప్రతిభ చూపి, డిసెంబర్ 6, 7, 8 లలో పంజాబ్ లోని సునామ్ లో జరిగే జాతీయ స్థాయి సెప్టో బాల్ పోటీలలో పాల్గొంటారని అన్నారు. పెద్దపల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం చదువు పైనే దృష్టి పెట్టకుండా శారీరక, మానసిక వికాసం లో ముఖ్య పాత్ర పోషించే క్రీడల పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ స్థాయి లో కూడా అద్భుత ప్రతిభ చూపి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని కోరుతూ, విజేతలైన విద్యార్థులను, పిఇటి స్రవంతి లను అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, రజియుద్దీన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే వివేక్ జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



జననేత పెద్దపల్లి మాజీ ఎంపీ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి నీరటి శంకర్ ఆధ్వర్యంలో పట్టణంలోని మానసిక వికలాంగుల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను నిర్వహించారు. మానసిక వికలాంగులకు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కనుకుంట్ల శ్రీను, మల్యాల కరుణాకర్ , చొప్పరి వెంకటేష్, ఈర్ల రమేష్, శ్యామ్, కలవేన స్వామి, శ్రీధర్ పాల్గొన్నారు

## సుల్తానాబాద్ సొసైటీలో రైతు పండుగ వేడుకలు

సుల్తానాబాద్ ప్రభాతవార్త:

సుల్తానాబాద్ ప్రాథమిక సహకార సంఘంలో శనివారం సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతు పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రైతు రాజులా బ్రతికేలా సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నాడని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో 11 24 సభ్యులకు గాను ఆరు కోట్ల,95 లక్షల 96 వేల 449 రూపాయలు జరిగాయని సంఘ పరిధిలో 10 సెంటర్లలో వరి ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని తెలిపారు. 505 మంది రైతులకు1,59, 25,000 రూపాయలను సన్న వడ్లకు రైతుల అకౌంట్లో ప్రభుత్వం జమ చేసిందని పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ లో 881 మంది రైతులకు 7 కోట్ల 91 లక్షల 75 వేల 100 రూపాయల క్రాఫ్ లోన్ అందించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బండ గోపయ్య, ముద్దసాని సురేష్ రెడ్డి, మేకల రాజయ్య, క్యాదాసి లచ్చయ్య, మానుపాటి పోచమ్మ ,గెల్లు పద్మ, పోతార్ల కమలమ్మ, కార్యదర్శి బూరుగు సంతోష్ కుమార్, తో పాటు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వివక్షత లేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

– మనమంతా సమానమే

– మండల తహసీల్దార్ పి. నవీన్‌కుమార్



**చొప్పదండి ప్రభాతవార్త:** సమాజంలో వివక్షతలేని సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని మండల తహసీల్దార్ పి. నవీన్‌కుమార్, మార్కెట్ కమిటి చైర్మెన్ కొత్తూరి మహేష్ అన్నారు. ఈమేరకు మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మానవులంతా సమానమేనని కులాల వ్యవస్థ మనం సృష్టించుకున్నదేనని అన్నారు. భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించిందని ఆర్టికల్ 14,15,17 ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించిందని అన్నారు. భారత రాజ్యాంగాన్ని హక్కులను గౌరవించవల్సిన అవసరం మనందరిపైన ఉందని అన్నారు. దళితులు ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ఎదిగేందుకు సమాజంలోని ఇతర వర్గాలు సహకరించాలని సూచించారు. ఎవరైనా వివక్షత చూపితే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. నేటి యువత అంబేద్కర్‌ను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దళితులు ఏమైనా భూ సమస్యలు ఎదుర్కుంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. వాటిని పరిశీలించి పరిష్కారం చూపే దిశగా కృషి చేస్తానని అన్నారు. మార్కెట్ కమిటి చైర్మెన్ కొత్తూరి మహేష్ మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం వలనే తనకు మార్కెట్ కమిటి చైర్మెన్ పదవి లభించిందని గుర్తు చేశారు. మనందరం ఆర్థికంగా, విద్యపరంగా ఎదిగినప్పుడే మనకు సమాజంలో గుర్తింపు వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా అదికారులు, గ్రామస్తులు, దళితులతో కలిసి సంపక్తి బోజనాలను చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ మునిగాల రాజేందర్, మాజీ ఎంపిటిసి బత్తుల లక్ష్మీనారాయణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మోహన్ రెడ్డి, పంచాయితి కార్యదర్శి అభినవ్, సోషల్ వెల్ఫేర్ అధికారి సత్యనారాయణ కారోబార్ గోలి శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం అద్యక్షులు కొలపురి ఆంజయ్య, లింగాల శంకర్, కొలపురి హన్మంతు, కార్తిక్, కొలపురి చంద్రయ్య, పెద్దెల్లి ప్రశాంత్, గద్దెల నర్సింగం, చందు, మల్లయ్య, రమేష్, గజ్జెల శ్రీనివాస్, అంజయ్య, కర్ర కాంతం, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల సమస్యలపై నిలదిస్తే అరెస్టు చేస్తారా...?

-మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**చొప్పదండి ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గురుకులాలలో అనేక సమస్యలు తిష్టవేసి ఉన్నాయని పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు గురుకుల సమస్యలను తెలుసుకునేందుకు గురుకులాల బాట చెపట్టాలని పిలుపు మేరకు గురుకుల సందర్శనకు వెళితే ఆరెస్టు చేస్తారా అని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. ఈ మేరకు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా గురుకులాలు కెజిబివిలు ఆదర్శ పాఠశాలలు ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలు పలు కళాశాలలను పరిశీలించేందుకు వెళ్తుండగా పోలీసులు ఆరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల విద్యను రేవంత్ సర్కార్ సంక్షోభంలోకి నెట్టిందని విమర్శించారు. 11 నెలల్లో 52 మంది విద్యార్థులు మరణించారని ఇందులో 38 మంది ఫుడ్ పాయిజన్ సంఘటనలు ఉన్నాయని అన్నారు. రాష్ట్రానికి విద్యాశాఖమంత్రి లేరని అన్నారు. ఆరెస్టులను ఖండిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆరెస్టు

రామడుగు ప్రభాతవార్త:



చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ గ్రామంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల సైనిక్ స్కూల్ సందర్శనకు బయలుదేరిన మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్‌ను పోలీసులు మార్గమధ్యంలో ఆరెస్టు చేశారు. ఆయనను రామడుగు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అతనితోపాటు సుమారు మరో 20 మందికి పైగా బిఆర్ఎస్ నాయకులను ఆరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఎందుకు అరెస్టు చేస్తున్నారు తనకు చెప్పాలని పోలీసులను నిలదీశారు.

# కొండగట్టు ఘాట్ రోడ్ లో ప్రమాదాల నివారణకు చర్యలు



**మల్యాలప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆలయానికి వెళ్లే ఘాట్ రోడ్డు మార్గం లో ప్రమాదాల నివారణకు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఇచ్చిన ఆదేశాల మేరకు చర్యలు చేపట్టినట్లు మల్యాల సిఐ నీలం రవి తెలిపారు, ఈ మేరకు ఘాట్ రోడ్ లోని పలు ప్రమాదకర మూల మలు పుల వద్ద వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని , అంతేకాకుండా ఘాట్ రోడ్ దిగే సమయంలో వాహనాలను గేర్ లోనే వాహనం నడపాలని సూచిస్తూ పలుచోట్ల ఫ్లెక్సీలను సిఐ నీలం రవి ఆధ్వర్యంలో మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ ఏర్పాటు చేశారు,

# గురుకులాలకు పోలీసుల భద్రత

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి నియోజకవర్గంలోని సాంఘిక సంక్షేమశాఖ గురుకులాలకు పోలీసులు భద్రత కల్పించారు. బి.ఆర్.ఎస్ పార్టీ గురుకులాల బాట చెపట్టడంతో ప్రభుత్వం అప్రమత్తమై గురుకులాలకు భద్రత కల్పించారు. ఈ నేపథ్యంలో పలువురు నాయకులను ముందస్తు ఆరెస్టులు చేసి స్థానికంగా ఉన్న పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు. ప్రతి గురుకులానికి ఒకరు ఇద్దరు పోలీస్ సిబ్బందిని సిఐ ప్రకాష్ గౌడ్, ఎస్సై గొల్లపల్లి అనూష కేటాయించి భద్రత కల్పించారు.

# మార్కెట్ యార్డ్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి



**మల్యాలప్రభాతవార్త** మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి నాబార్డు ద్వారా నిధులు మంజూరు చేయాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు విజ్ఞప్తి చేసినట్లుమల్యాల ఏఎంసి చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు, వ్యవసాయ మార్కెట్ పరిధిలోని మల్యాల, కొడిమ్యాల మండలాల రైతులకు మరిన్ని సేవలు విస్తరించేందుకు గాను, మల్యాల కొడిమెల మండలాలలో ఐదువేల మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల గోదాముల నిర్మాణానికి నాబార్డ్ నుండి నిధులు మంజూరు చేయాలని, అలాగే మల్యాల మండలం రామన్నపేట నూకపెల్లి వరద కాలువ సంబంధించిన స్థలం మండలం తిరుమలపూర్ వద్ద ప్రభుత్వ స్థలం కేటాయించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యంని కోరినట్లు తెలిపారు, ఇందుకు గాను ఎమ్మెల్యే సత్యం మార్కెట్ కమిటీ అభివృద్ధికి సానుకూలంగా స్పందించినట్లు వివరించారు,


# చొప్పదండి వార్త




# పురపాలక సంఘం సాదారణ సమావేశం

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ అద్యక్షతన మున్సిపల్ కమీషనర్ కె. నాగరాజు ఆద్వర్యంలో పురపాలక సంఘం సాదారణ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు పలు అభివృద్ధి పనులకు సంబందించి తీర్మాణాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయ, కౌన్సిలర్లు కొట్టె అశోక్, మాదురి శ్రీనివాస్, చేపూరి హేమ, కొత్తూరి మహేష్, కొత్తూరి స్వతంత్రభారతి, పెరుమాండ్ల మానస, దండె జమున, నలుమాచు జ్యోతి, బిజిలి అనిత, పురపాలక సంఘం మేనేజర్‌ప్రశాంత్ పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతు వేదికలో రైతు పండగ

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని రైతు వేదికలో రైతు పండగ కార్యక్రమాన్ని పలువురు రైతులు విక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రెవంత్ రెడ్డి సందేశాన్ని రైతులు విని హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మార్కెట్ కమిటి చైర్మెన్ కొత్తూరి మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు. రైతు పక్షపాతిగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పడానికి నిదర్శనం సన్నబియ్యానికి 500 రూపాయల బోనస్ చెల్లించడమే నిదర్శనమని తెలిపారు. రైతులు సన్నబియ్యాల వైపు మొగ్గుచూపి బోనాస్ పొందాలని సూచించారు ఈకార్యక్రమంలో కౌన్సిలర్ కొత్తూరి మహేష్, మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు రమ్యజ్యోత్స్న, తాళ్లపల్లి సాయిప్రసన్న, పలువురు రైతులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**మల్యాలప్రభాతవార్త** మల్యాల మండలం సర్వపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన బాసూజీ గంగారాం మృతి చెందడం బాధాకరమని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ అన్నారు, శనివారం పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు, 2001 నుండి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నటువంటి ఉద్యమకారుడైన గంగారం మృతి పార్టీకి తీరని లోటని ఈ సందర్భంగా అన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతి గౌడ్ రత్నాకర్ రెడ్డి భీమయ్య ఐలయ్య పాల్గొన్నారు

# రైతు వేదికలో రైతు పండుగను వీక్షించిన రైతులు

**మల్యాలప్రభాతవార్త** మహబూబ్ నగర్ లో శనివారం నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు పండగ ప్రత్యక్ష ప్రసారాన్ని మల్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రత్యక్ష ప్రసారాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు నాయకులు వీక్షించారు, ఈ కార్యక్రమంలో మల్యాల తక్కలపల్లి సింగిల్ విండో చైర్మన్లు రామలింగారెడ్డి చంద్రశేఖర్ కాంగ్రెస్ నాయకులు దారం ఆదిరెడ్డి వెలుమ లక్ష్మారెడ్డి , నేరెళ్ల సతీష్ రెడ్డి అల్లూరి రాజేశ్వర్రెడ్డి, కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, రామారావు, జలంధర్ తోపాటు మండల వ్యవసాయ అధికారి చంద్ర దీపక్ ఏఈవో మంజుల, పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు

# వేములవాడ వార్త

## సిఎం రేవంత్ రెడ్డి, ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ మండలం నూకలమర్రి గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరు చేసిన సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వకుళభరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు పాల్గొన్నారు. వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో 2 కోట్ల 33 లక్షల 72 వేల రూపాయలతో 33/11 కెవి సబ్ స్టేషన్ ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంజూరు చేశారు. సబ్ స్టేషన్ మంజూరు పట్ల గ్రామస్థులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మాజీ ఎంపిపి రంగు వెంకటేష్, మాజీ ఎంపిటిసి శంకరవ్వ, రాములు, శాఖ అధ్యక్షులు పాలకుర్తి పరశురాం, వంగపల్లి మల్లేశం, రోమాల ప్రవీణ్, రాజు, సంజీవ్, సంపత్, మల్లయ్య, శంకరయ్య, రణధీర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కుల రహిత సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలి

చందుర్తి నవంబర్ 30 ప్రభాతవార్త :

కులరహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృష చేయాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు దప్పుల అశోక్ అన్నారు చందుర్తి మండలం కట్ట లింగంపే ట గ్రామంలో శనివారం పౌరహక్కుల దినోత్సవం ( సివిల్ రైట్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు దప్పుల అశోక్ మాట్లాడుతూ పౌర హక్కుల దినోత్సవం ముఖ్య ఉద్దేశం భూమిపై నివసించే ప్రజలందరూ సమాన హక్కు కలిగి ఉండాలని కుల వివక్ష లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండటమే అన్నారు, రాజ్యాంగం ద్వారా ఈ దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించబడ్డాయని ప్రజలందరూ ఏ కులమైనా ఒకటేనని అన్నారు, ఈ సందర్భంగా అంటరానితనం నిర్మూలనకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు, ఈ కార్యక్రమంలో చందుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఇన్చార్జి ఎంపీడీవో ప్రదీప్ కుమార్, ఐకేపీ ఏపీఎం రజిత ఐసీడీఎస్ సూపర్వైజర్ శంకరమ్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఉపాధి హామీ ట్ల్లి రాజయ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ ఎన్నిక

చందుర్తి నవంబర్ 30 ప్రభాతవార్త:




జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్, కృష్ణయ్య ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యకల పర్శరాములు ఆధ్వర్యంలో నూతన కమిటీలను శనివారం ఎన్నుకున్నారు,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా సంబు ఎలేందర్, వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జిగా దొరిశెట్టి అరుణ్ తేజ చారి, వేములవాడ రూరల్ మండల అధ్యక్షులుగా దానే తిరుపతి, వేములవాడ అర్బన్ మండల ప్రధాన కార్యదర్శిగా చిగుర్ల పరశురాం, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా, గడ్డం నరేష్ ,చందుర్తి మండల అధ్యక్షులుగా అమరబండ ప్రసాద్ ను నియమించారు, ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పర్శరాములు మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం విద్య ,ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీల హక్కుల కోసం ఎప్పటికప్పుడు పోరాడుతూ ముందుకు వెళ్లాలని కోరారు, త్వరలో గ్రామ గ్రామాన బీసీలను చైతన్య పరుస్తూ వారి హక్కుల కోసం పోరాడుతమన్నారు, ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బైరగోని గోపి గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కోరుట్ల రమేష్, జిల్లా కార్యదర్శి ఎడ్ల నరేందర్, చిలువేరు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## 24 మందికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వసంత రావు, వేములవాడ డిసిహెచ్ డాక్టర్ పెంచలయ్య ఆధ్వర్యంలో కుటుంబ నియంత్రణ కోత కుట్టు లేని (ఎన్విఎస్) ఆపరేషన్ శిబిరం రెండవ రోజు శనివారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వసంత రావు, వేములవాడ డిసిహెచ్ డాక్టర్ పెంచలయ్య డాక్టర్లు రవీందర్, రమేష్‌లతో కలిసి 24 మంది పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్యశ్రీ, డాక్టర్ రేఖ, డాక్టర్ అనిత, డాక్టర్ రేణు ప్రియ, డాక్టర్ లక్ష్మణ్ ప్రసన్న, ప్రాథమిక ఆరోగ కేంద్ర వైద్యాధికారులు, సూపర్ వైజర్లు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.



## పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

**- మున్సిపల్ సాధారణ సమావేశంలో చైర్ పర్సన్ మాధవి**

వేములవాడ, ప్రభాతవార్త.




పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని శానిటేషన్ అధికారులకు, సిబ్బందికి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి రాజు ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయంలో శనివారం చైర్ పర్సన్ మాధవి అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 19 అంశాలకు సంబంధించిన బిల్లు సభ్యుల సహకారంతో ఆమోదం పొందింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాధవి మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా అందించే తాగునీరు మురికిగా రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ విలీన వార్డులలో అభివృద్ధి పనులపై, అదేవిధంగా శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గత ఐదు సంవత్సరాలుగా మున్సిపల్‌లోని అన్ని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ సంపత్ రెడ్డి, వైస్ చైర్మన్ మహేష , పాలక వర్గ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డిసెంబర్ 9 వరకు ఓటరు నమోదు గడువు

వేములవాడ, ప్రభాతవార్త.

ఎమ్మెల్సీ పట్టభద్రుల, టీచర్స్ ఓటరు నమోదు గడువు డిసెంబర్ 9వ తేదీ వరకు ఉందని వేములవాడ ఆర్డీఓ ఎస్.రాజేశ్వర్ తెలిపారు. వేములవాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో వేములవాడ అసెంబ్లీ నియోజక వర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఆర్డీఓ ఎస్.రాజేశ్వర్ శనివారం సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదులో ఇప్పటి వరకు వేములవాడ నియోజక వర్గంలో 3098 మంది పట్టభద్రులుగా, 168 మంది టీచర్స్ ఓటు హక్కు నమోదు చేసుకున్నారని తెలిపారు. డిసెంబర్ 9 వరకు గడువు ఉన్నందున అర్హులైన పట్టభద్రులు, టీచర్స్ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో వేములవాడ మున్సిపల్ కమిషనర్ జి.అన్వేష్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీం, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు వి.నిత్యానంద రావు, పోలాస నరేందర్, పిన్నింటి హనుమండ్లు, సిహెచ్.రామస్వామి గౌడ్ తదితరులున్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల, టీచర్స్ ఓటర్ నమోదు కార్యక్రమం

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో శనివారం వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన వివిధ రాజకీయ పార్టీల నేతలతో వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. రాజేశ్వర్ సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు ఇప్పటి వరకు నియోజకవర్గంలో 3098 మంది పట్టభద్రులుగా, 168 మంది టీచర్స్ గా నమోదు అయ్యారని ఆర్డీవో తెలిపారు. ఎమ్మెల్సీ పట్టభద్రుల టీచర్స్ ఓటర్ నమోదు గడువు డిసెంబర్ 9వ తేది వరకు ఉన్నందున, అర్హులైన పట్టభద్రులు, టీచర్స్ ఓటర్ నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు వి. నిత్యానంద రావు (కాంగ్రెస్), పోలాస నరేందర్ (బీఆర్ఎస్), పిన్నింటి హన్మాండ్లు (బిజెపి), సిహెచ్ రామస్వామి గౌడ్ (టిడిపి) పార్టీల నేతలతో పాటుగా వేములవాడ మున్సిపల్ కమీషనర్ జి. అన్వేష్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ అబ్దుల్ రహీం లు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ పాత్రికేయుని జన్మదిన వేడుకలు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



సీనియర్ పాత్రికేయులు, జర్నలిస్టుల సంక్షేమ సంఘం వేములవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్, సేవా పురస్కార్ అవార్డు గ్రహీత వొద్యాల వేణు జన్మదిన వేడుకలు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా జరిగే నిత్యాన్నదాన కార్యక్రమానికి ముందు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి అవార్డులకు అన్నదాన కార్యక్రమంతో పాటు కేక్ పంపిణీ చేయడం జరిగిందని, ఎంతో మంది దాతల ద్వారా పేదల, అనార్థుల అన్నదాన కార్యక్రమానికి విరాళాలు అందేలా కృషి చేస్తున్నారని ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, వొద్యాల వేణు, ప్రతాప నటరాజ్, చల్లా సత్తయ్య, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్, దురిశేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.

చందుర్తి నవంబర్ 30 ప్రభాతవార్త:

చందుర్తి మండల కేంద్రంలోని ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొట్టె ప్రభాకర్ పంపిణీ చేశారు, గ్రామానికి చెందిన పులి లచ్చయ్యకు 43000. ఒట్టేల శిరీష కు 27,500 చెక్కులను అందజేశారు వివిధ వ్యాధులతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఆర్థిక సహాయం అందజేశారు, ఇరువురికి 70,500 వేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సత్యం, మర్రి కృష్ణ, నాగుల శంకర్, పోతరాజు రవి, పొంచెట్టి లింగయ్య, మర్రి లక్ష్మణ్ తిరుపతి,పులి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత చట్ట వ్యతిరేక పనులకు దూరంగా ఉండాలి

**- సీఐ రాజు**

మంథని ప్రభాతవార్త



యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చట్ట వ్యతిరేక పనులకు పాల్పడవద్దని అలా వివరించిన వారి పట్ల చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సీఐ రాజు అన్నారు. రామగుండం సిపి శ్రీనివాస్ , పెద్దపల్లి డిసిపి చేతన,గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ ఆదేశాల మేరకు శనివారం మంథని పట్టణంలోని శ్రీపాద కాలనీలో కార్డెన్ సర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ మరియు మంథని ఎస్సై దీ రమేష్ గారు శ్రీపాద కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటి వల్ల కలిగే అనర్థాలను ఆయన వివరించారు. గంజాయి మత్తు పదార్థాలను ఎవరైనా సేవించిన విక్రయించిన తమ సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు . ప్రభుత్వం ఉద్యోగాలకు నోటిఫికేషన్ వచ్చిందని నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు సమాయత్తమై ఉద్యోగాలు సాధించుకోవాలని ఆయన సూచించారు. మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని ఒకవేళ ఇస్తే తల్లిదండ్రుల పైన కేసులు చేస్తామని అన్నారు. అనుమానంగా ఎవరైనా సంచరించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తన సూచించారు . సరైన పత్రాలు లేని పలు వాహనాలనుసేజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు . ఈ కార్యక్రమంలో మంథని ఎస్ఐ రమేష్, రామగిరి ఎస్సై చంద్ర కుమార్, ముత్తారం ఎస్సై నరేష్ తో పాటు మంథని సర్కిల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కలెక్టర్ చొరవతో విద్యార్థులకు సైకిళ్ల అందజేత

మంథనిరూరల్ ప్రభాతవార్త : ఆరెంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ మధ్య సందర్శించినప్పుడు పాఠశాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అడగగా, పాఠశాలకు కు సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో దూర ప్రాంతం నుండి కాలినడకన వస్తున్న పదవ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు ప్రత్యేక తరగతులకు హాజరవడంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టర్ కోయ శ్రీహర్ష కు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చెప్పడంతో తక్షణమే స్పందించిన కలెక్టర్ విద్యార్థులకు రవాణా వ్యయ ప్రయాసలను తగ్గించడం కోసం వారికి సైకిళ్లను మంజూరు చేయడం జరిగింది. విద్యార్థుల సమస్యలపై తక్షణమే స్పందించిన కలెక్టర్ కు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సైకిళ్లను శనివారం



పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బెజ్జాల శ్రీలత, గ్రామ సచివాలయ అధికారి చంద్రశేఖర్ , ఏపీపీసి చైర్మన్ ప్రేమలత, చేతులమీదుగా విద్యార్థులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులను ఎడిట్ చేసే అవకాశం కల్పించాలి

**- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని**

మంథని ప్రభాత వార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత నిర్వహించిన ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులను తిరిగి ఎడిట్ చేసే అవకాశం కల్పించాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతన వేణ క్రాంతి కుమార్ కోరారు సకలజనులహితం ప్రగతిపథం ప్రజా ప్రభుత్వం పేరిట రేవంత్ సర్కార్ ఎంతో ఆర్భాటంగా సకల జనుల సర్వే నిర్వహించిన తదుపరి చాలా మంది ప్రజలు ఏవైతే అర్హత ఉండి ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు ప్రజలు అధిక సంఖ్యలో అర్జీ చేసుకుని ఉన్నారనీ డాటా ఎంట్రీలో జరిగిన తప్పిదాల మూలంగా మరియు సిబ్బంది చేసిన తప్పుల మూలంగా ఎంతో మంది నిరుపేద ప్రజలకు ప్రభుత్వం ప్రకటించిన పథకాలకు అర్హులు కాలేకపోయారని ఆయన అన్నారు. ఆయా గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీల్లో ఉప్పల్ తిప్పలుగా వస్తున్న దరఖాస్తు లను పరిష్కరించాలంటే త్వరితగతిన ప్రజాపాలన దరఖాస్తులకు సంబంధించిన వెబ్



సైట్ ని పునరుద్ధరించి ఎడిట్ ఆప్షన్ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ విషయంపైన మంత్రి శ్రీధర్ బాబు తగిన రీతిలో ఆలోచన చేసి సీఎం గారి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం దిశగా ప్రయత్నం చేయాలని ఆయన కోరారు.

## 24 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తికే అంకితం

**- జిల్లా హెచ్ఎం అసోసియేషన్ అధ్యక్షులు జినుక మల్లేష్**

రామగిరి ప్రభాతవార్త:



24 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తికే ఆమె అంకితమని,ఆమె సేవలు ఘనీయమని పెద్దపల్లి జిల్లా హెచ్.ఎం అసోసియేషన్ అధ్యక్షులు జినుక మల్లేష్ అన్నారు. రామగిరి మండలం బేగంపేట జెడ్ పి హెచ్ పాఠశాల గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయురాలు అల్లం లూర్థు మేరిని పదవీ విరమణ కార్యక్రమం స్థానిక ఉపాధ్యాయుడు మల్కా రామకృష్ణారావు అధ్యక్షతన జరగగా మల్లేష్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ప్రతి పాఠశాలలో ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా శాలువాలు పూలుమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ లు కొమురయ్య (రామగిరి), ఇరుగరాళ్ల ఓదెలు( ముత్తారం), దాసరి లక్ష్మి (మంథని), టి.విమల (పాలకుర్తి) హెచ్.ఎం లు తూము శోభన్ రావు,లక్ష్మి, పద్మారాణి,మోసం శ్రీనివాస్, ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

మంథని ప్రభాతవార్త:



సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని శనివారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులు విద్య వనరుల కేంద్రం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత సంవత్సరం హనుమకొండ సమగ్ర శిక్ష దీక్ష శిబిరంలో ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలో రెగ్యులర్ చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఆ మాట మీదకు వెంటనే రెగ్యులర్ చేయాలని రెగ్యులర్ చేసేంతవరకు సమగ్ర శిక్ష ఉద్యోగులకు వెంటనే పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు . ఈ నిరసన కార్యక్రమంలో సిఆర్పిల జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మల్లన్న, మండల జేఏసీ అధ్యక్షురాలు కొత్త వడ్ల సుప్రజ, శ్రీనివాస్, సౌజన్య, రాధిక, స్వప్న శ్రీనివాస్ , వీరేశం, ధనుంజయ్, కృష్ణ, చంద్రమోళి, ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

## యాదవులకు ఆత్మీయ సన్మానం

రామగిరి ప్రభాతవార్త:

ఈ నెల 24న గోదావరిఖని చౌరస్తాలో నిర్వహించిన సదరమ్ కార్యక్రమానికి కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన మేకల కొమురయ్యకు చెందిన దున్నపోతును తీసుకెళ్లారు. సదరమ్ కార్యక్రమానికి సహకరించిన కొమురయ్య యాదవ యాదవ్ కు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ యాదవ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అలాగే తమ గ్రామానికి విచ్చేసినందుకు శ్రీధర్ యాదవ్ కు కమాన్ పూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి ఆత్మీయ సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు గెల్లు లింగయ్య, బోదన హరిప్రసాద్, కల్వల రాజు, ఈర్ల భూమయ్య, ఈర్ల అజయ్, మేకల సతీష్, లక్కీ, మారక స్వామిలతో పాటు తదితరులు ఉన్నారు.






## రైతుల కళ్లలో కాంతిని చూడటమే ప్రభుత్వ లక్ష్యం

**- మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**

మంథనిరూరల్ ప్రభాతవార్త:



రైతులకు ఇచ్చిన హామీలన్ని నేరవేర్చి రైతుల కళ్లలో కాంతిని చూడటమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శనివారం రైతు పండుగ కార్యక్రమాన్ని ఉద్దేశించి సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మ్యానిపెస్టో కమిటీ చైర్మన్, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రైతులకు ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలనే దృఢ సంకల్పంతో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.2లక్షల రుణమాఫీ కింద రూ.18వేల కోట్లు విడుదల చేసిందని అన్నారు. అంతేగాకుండా సన్నాలకు రూ.500 బోనస్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్, తదితర పథకాల అమలుతో అన్నదాతల్లో ఆనందం వ్యక్తమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పట్ల సతీష్‌కు నివాళులర్పించిన శ్రీను బాబు

మంథని ప్రభాతవార్త :



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నా యకుడు, మంథని మేజర్ గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యుడు శ్రీరంభట్ల సతీష్ కుమార్ మృతదేహానికి శనివారం రాత్రి మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ళ శ్రీనుబాబు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సతీష్ అనారోగ్యంతో మృతి చెందడం చాలా బాధ కలిగించిందని, సతీష్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. సతీష్ అందరితో కలుపుకోరుగా ఉండేవారని పార్టీలో చురుకుగా పనిచేసే నాయకుడని ఆయన కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సతీష్ సోదరులు హరీష్,శ్రీనివాస్ లను , మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సంతోష వారి కుటుంబ సభ్యులను శీను బాబు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో శీను బాబు వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## పెంచికల్ పేటలో పౌరహక్కుల దినోత్సవం

రామగిరి ప్రభాతవార్త:

కమాన్ పూర్ మండలంలోని పెంచికల్ పేట గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షెడ్యూల్ తెగల జాతులపై గ్రామం లో అంటరానితనం, దేవాలయాల ప్రవేశం, రెండు క్లాసుల పద్ధతి కొనసాగుతుందా, పబ్లిక్ కొలాయిల వద్ద అస్పృశ్యత కొనసాగుతుందా,ఇలా ఈ అంశాల గురించి సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వాసంతి, ఆర స్రవంతి, కార్యదర్శి ములుమూరి తిరుపతి, హెడ్ కానిస్టేబుల్ రహీమ్, శ్రీనివాస్, అంబేద్కర్ సంఘం నాయకులు అంబటి కనకయ్య, దాసరి రామస్వామీ, భూపెల్లి మల్లేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# మాట నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:

మాట నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం. సన్నాలకు క్వింటాలుకు రూ.500 అదనం. అదనపు ప్రయోజనంతో రైతులకు ఆనందంగత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతు సంక్షేమ ప్రభుత్వాన్ని స్థాపిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మాటనిలబెట్టుకుంటుంది వరికి రూ. సన్న రకానికి మద్దతు ధరతో పాటు 500 బోనస్ హామీ అమలుకు రాష్ట్ర ప్రభుత్వంచర్యలు చేపట్టింది వానాకాలం పంట సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ప్రకటించారు. దీంతో మండలంలో సుమారు 70శాతం సన్న వరి సాగు చేశారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి సన్న వడ్లను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడంతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నారు. రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బులతో పాటు బోనస్ కూడా జమ అవుతుండడంతో రైతుల్లో ఆనందం వెల్లువిరుస్తోంది. అదనపు ప్రయోజనం రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమది రైతు సంక్షేమ ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ నిరూపించుకుంటుంది.



నాకున్న మూడు ఎకరాల భూమిలో సన్న రకం వరి సాగు చేశాను మండల వ్యవసాయ అధికారుల ప్రోద్బలంతో ధాన్యం దిగుబడి 60 కింటలు వ చ్చాయి ధాన్యా నికి మద్దతు ధరతో పాటు క్వింటాలకు బోనస్ రూపాయలు 500 రూపాయలతో అద నంగా 30000 నా ఖాతాలో జమ అయినం దుకు సంతోషంగా ఉంది రైతుల పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను

**-ముస్కు సంపత్, ఉషన్నపల్లి**



నాకున్న రెండు ఎకరాలలో సన్న రకం వరి ధాన్యాన్ని పండిం చాను 40 కింటాలు రాగా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరతో పాటు ధాన్యం దిగుబడి తగ్గిన క్వింటాలకు 500 రూపా యల బోనస్ రూపా యలు 20000 అద నంగా అదనంగా రావడంతో సంతోషంగా ఉందినా బ్యాంకు ఖాతా లో జమ అయినాయి ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను

**- ఎర్ర రాజయ్య ఉషన్న పల్లి**

## విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోని ప్రభుత్వం

**- ఎఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ జశ్వంత్**

కొనరావుపేట, ప్రభాతవార్త.



అనేక కారణాలతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రాణాలు పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎఐఎస్ఎఫ్ మండల కన్వీనర్ జశ్వంత్ మండిపడ్డారు. ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన ప్రభుత్వ పాఠశాలల బంద్ కొనరావుపేట మండలంలో శనివారం విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కనీసం విద్యా శాఖకు మంత్రి కూడా లేకుండా సంవత్సరం పాలన పూర్తి చేశారని, విద్యా వ్యవస్థపై అసలు సమీక్షలు జరగడం లేద అన్నారు. గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా సంవత్సర కాలంలో 50 మంది విద్యార్థులు చనిపోవడం జరిగిందని, విద్యుత్ ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురవుతున్నారని, వరుస ఘటనలు జరుగుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా అవడం లేదని అన్నారు. ఈ సంఘటనకు ముఖ్యమంత్రి బాధ్యత వహించాలని, ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ బంద్ చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ మల్లికార్జున్, విద్యార్థులున్నారు.

## గోదావరి నది పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**- పీఠాధిపతి శ్రీ అతితేశ్వరానందా పర్వత స్వామీజీ**

ధర్మపురి ప్రభాతవార్త:



పవిత్రమైన గోదావరి నది పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీలంక అద్వైత పిఠాధిపతి శ్రీ అతితేశ్వరానంద పర్వత స్వామీజీ అన్నారు. గోదావరి మహా హారతి కార్యక్రమ వ్యవస్థాపకులు పోలుసాని మురళీధర్ రావు ఆధ్వర్యంలో ధర్మపురి క్షేత్రంలో శనివారం రాత్రి గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పీఠాధిపతి మాట్లాడుతూ పంచభూతాలు దైవంతో సమానమని వాటిని పరిరక్షించుకోవాలని సూచించారు. అలాగే గోమాతను పూజించాలని హిందువుల సాంప్రదాయం ప్రకారం ఆవులను పూజిస్తారని, ఆవులను హతమార్చడం పాపమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మురళీధర్ రావు మాట్లాడుతూ గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని, 2012 లో ఇట్టి కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని అన్నారు. లోక కళ్యాణార్థం కుల, మతాలకతీతంగా గోదావరి మహా హారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఇట్టి కార్యక్రమానికి భక్తులు మద్దతు తెలపడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అంతకుముందు వేద పండితులు గోదావరి నదికి పూజలు నిర్వహించారు. చివరగా స్వామీజీ చేతుల మీదుగా గోదావరి హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోదావరి మహా హారతి బాధ్యులు వీర గోపాల్, సుధాకర్ రావు, పిల్లి శ్రీనివాస్ ,బండారి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## ఎల్ వో సి అందించిన ప్రభుత్వ విప్

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండలం లోని శ్రీరాములపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్ కు ఆపరేషన్ నిమిత్తం లక్ష రూపాయల ఎల్ వో సి అందించిన ప్రభుత్వ విప్ ఆడ్లురి లక్ష్మణ్ కుమార్. గ్రామానికి చెందిన నాగుల వెంకటేష్ ప్రమాదం లో గాయపడి చికిత్స పొందుతున్నాడు ఆపరేషన్ నిర్వహించాలని వైద్యులు సూచించగా ఆర్థిక స్థోమత లేకపోవడంతో విషయాన్ని స్థానిక నాయకులు ప్రభుత్వ విప్ తెలుపగా తక్షణమే స్పందించి ఎల్ వో సి మంజూరు చేపించి కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాములు గౌడ్**

పెగడపల్లి, ప్రభాతవార్త:

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ అన్నారు. పెగడపల్లి రైతు వేదికలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రకారం రూ. రెండు లక్షల రుణ మాఫీ చేసిందని, రైతు భరోసా డిసెంబర్ నెల ఆఖరి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరానికి రూ. 7500 చొప్పున ఖాతాల్లో జమ చేస్తారని తెలిపారు. సన్న వడ్లకు క్వింటాల్ కు రూ. 500 బోనస్ రైతు ఖాతాలో జమ చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్న సందర్భంగా రైతు ప్రభుత్వంగా రైతులు సంబరాలు జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోలి మహేందర్ రెడ్డి, తోట మోహన్ రెడ్డి, కడారి తిరుపతి, సంధి మల్లారెడ్డి, తడగొండ రాజు, బండారి శ్రీనివాస్, అమీర్ శెట్టి మల్లారెడ్డి, మందపల్లి అంజయ్య, చెట్ల కిషన్, దీకొండ మహేందర్, పటేల్ సత్యనారాయణ రెడ్డి, కట్ల సత్తయ్య, తడగొండ తిరుపతి, లింగంపల్లి మహేష్, కురిక్యాల హరి శేఖర్, మూల రామ్ రెడ్డి, బొద్దు రమేష్, గర్వంద రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి పండ్ల పంపిణీ

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రం నుండి 31 మందికి ఉచిత కంటి ఆపరేషన్ కరీంనగర్ చల్మెడ ఆనందరావు ఆసుపత్రిలో విజయవంతం అయ్యాయని మాజీ ఎంపీటీసీ బోడకుంట శంకర్ తెలిపారు. వారికి పళ్ళు పంపిణీ చేసి ఉచిత రవాణా భోజన వసతులు కల్పించామన్నారు. ఉచిత కంటి శస్త్ర చికిత్సలకు సహకరించిన నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్, డా. అనురాగ్ పవార్, లగిశెట్టి వంశీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఎవరైనా కంటిలో పొరలు ఉన్నవారు నేరుగా సంప్రదిస్తే మరో సారి క్యాంప్ నిర్వహించి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి డిగ్రీ కళాశాల కరెస్పాండంట్ పల్కపాటి రాజేష్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రజాపాలనపై వ్యాసరచన పోటీలు

**-మండల విద్యాధికారి భూమయ్య**

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త :

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకొని పలుప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో వ్యాస రచన పోటీలను నిర్వహిస్తున్నామని జగిత్యాల అర్బన్ మండల విద్యాధికారి వి.భూమయ్య పేర్కొన్నారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాల పురానిపేట్, రూరల్ మండల ఎమ్మార్సి దరూర్ క్యాంప్, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఈ వ్యాస రచన పోటీలు నిర్వహిస్తామన్నారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు రేనోవేబుల్ ఎనర్జీ సోర్సెస్ అనే అంశంపై పోటీ నిర్వహిస్తామని ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి ఇద్దరికీ తక్కువగా కాకుండా పాల్గొనేలా కృషి చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈవో భూమయ్య కోరారు.

## పోలీసుల అదుపులో గంజాయి నిందితులు

కొనరావుపేట, ప్రభాతవార్త.

గంజాయి సేవించేందుకు తరలిస్తుండగా ముగ్గురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కొనరావుపేట మండలం కొలనూర్ గ్రామానికి చెందిన అరుణ్, సాయికృపాకర్, సాయికృష్ణ అనే ముగ్గురు యువకులను కొనరావుపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరుణ్, సాయికృపాకర్ అనే ఇద్దరు యువకులకు మధ్య జైల్లో పరిచయం ఏర్పడింది. గంజాయికి అలవాటు పడ్డ అరుణ్ కృపాకర్‌కు ఫోన్ చేసి గంజాయి తెమ్మని చెప్పగా, శనివారం సాయంత్రం మరో యువకుడు సాయకృష్ణ వెంట తీసుకొని ఆ ముగ్గురు కొలనూర్ శివారులో గంజాయి సేవించేందుకు వెళ్తుండగా, సమాచారం తెలుసుకున్న కొనరావుపేట ఎస్ఐ ప్రశాంత్ రెడ్డి పోలీసు సిబ్బందితో కలిసి వారిని పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి 54 గ్రాముల గంజాయి, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.

## రైతు వేదికలో రైతు పండుగ మహాసభ ప్రత్యక్షప్రసారం

గొల్లపల్లి, ప్రభాతవార్త:

ప్రజా ప్రాలన విజయోత్సవలలో బాగంగా గొల్లపల్లి రైతు వేదికలో ప్రత్యక్ష ప్రసారం లో పాల్గొన్న రైతులు. రైతు పండుగ సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించిన రైతు విజయోత్సవాలు ముగింపు సందర్భంగా మహబూబ్ నగర్ లో జరిగిన రైతు పండుగ మహాసభ ను రైతులకు ప్రత్యక్ష ప్రసారం ద్వారా రైతులకు చూపించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మాజీ సర్పంచులు ముస్కు నిశాంత్ రెడ్డి, సత్యనారాయణ, పురంశెట్టి వెంకటేశం, ఏఎంసీ డైరెక్టర్లు అభ్యుదయ రైతులు, కస్తూరి హరి కిరణ్, కిష్టంపేట రమేష్ రెడ్డి, కాస గంగాధర్, కాసారపు ప్రవీణ్, మహేందర్ రెడ్డి, వ్యవసాయ అధికారులు శ్రీనివాస్, ఏఓ టెక్నికల్, విస్తరణాధికారులు కాసారపు అశ్విని, గంగాధర్ నాయక్, సంధ్య ,శివలీల వంశీ తదితరులు పాల్గొన్నారు



# అధికారం పోయిందన్న ప్రస్టేషన్ లో ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్న కేటీఆర్

## కష్టాల్లో ఉన్నవారికి ప్రభుత్వం అండగా ఉంటుంది

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

## ప్రభుత్వ విప్, వేములవాడ ఎం ఎల్ ఏ ఆది శ్రీనివాస్

*సిరిసిల్ల బ్యూరో, ప్రభాతావార్త ;*

అధికారం పోయిందన్న ప్రస్టేషన్ లో కె టి ఆర్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడున్నారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎం ఏల్ ఏ ఆది శ్రీనివాస్ ఆరోపించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిరిసిల్ల పాలిస్టర్ అసోసియేషన్ సభ్యులు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంఛార్జి కేకే మహేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణానికి చెందిన ప్రముఖ వస్త్ర వ్యాపారస్తులు రాష్ట్రంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా వారికి స్వాగతం పలుకుతున్నమని తెలిపారు. ఈ రోజు నుండి వారు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులని వారి యోగ క్షేమాలు కాంగ్రెస్ పార్టీ చూసుకుంతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చూస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతాని కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహబూబున గర్ లో రైతు పండగ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నాట్లు చెప్పారు. గతంలో చెప్పినట్టుగానే జిల్లా అభివృద్ధి ఎక్కడ ఆగదని స్పష్టం చేశారు. ఎవరు కష్టాల్లో ఉన్న వారికి అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉంటుందన్నారు. గత ప్రభుత్వం పెట్టిన 270 కోట్ల బకాయిలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో, జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ ల ఆధ్వర్యంలో నేతన్నలకు చెల్లించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం బతుకమ్మ చీరలను నాసిరకం ఇచ్చిందని అందరు వ్యతిరేకించడంతో మహిళా తల్లులకు చక్కటి చీరలు అందించే విధంగా కోటి పైగా చీరెలు నేతన్నలకు ఆర్డర్ ఇచ్చామని పేర్కొన్నారు. 30 సంవత్సరాల నేతన్నల కల యారన్ డిపోను ఏర్పాటు చేశామని గతంలో నేతన్నలు రెండు రాష్ట్రాలు దాటి వెళ్లి నూలు తీసుకురావాల్సి న పరిస్థితి ఉండేదన్నారు. 50 కోట్లతో చేనేత క్లస్టర్ గా ఉన్న వేములవాడలో నూలు డిపోను ఏర్పాటు చేస్తున్నామని గత పాలకులకు మన ప్రాంతంలోనూలు డిపో ఏర్పాటు చేయాలనే ఆలోచన రాలేదని విమర్శించారు.నా చర్మం ఒలిచి మీకు చెప్పులు కొట్టిస్తానని గొప్ప గొప్ప మాటలు చెప్పిన కె టి ఆర్ మన ప్రాంత ప్రజలపై మొసలి కన్నీరు కార్చారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో రెండవ స్థానంలో ఉండి యువరాజుగా చలామణి అయి నేతన్నలకు బకాయిలు పెట్టారని మండిపడ్డారు. ఆదికారులను పట్టుకొని ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం, జిల్లా కలెక్టర్ ను కాంగ్రెస్ కార్యకర్తగా అభివర్ణించడం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్ అధికారం పోయిన ప్రస్టేషన్లో సిరిసిల్లలో తన పీఠాలు కదులుతున్నాయని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని దుయ్యబాట్టారు. కలెక్టర్ నుంచి ముఖ్యమంత్రి వరకు వారిపై బూతులు మాట్లాడితే సగటు కాంగ్రెస్ కార్యకర్త చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. ఆనాడు జిల్లా కావాలని ఉద్యమకారులు ప్రజలందరూ రోడ్ ఎక్కినప్పుడు ఢిల్లీలో ఉండి జిల్లాగా చేయడం వీలు కాదని క్షమించండి అని బహిరంగ లేఖ రాశారని గుర్తు చేసారు. ఈరోజు సబ్బండ వర్గాల పోరాటం చేస్తే జిల్లా వస్తే జిల్లా కేంద్రంలో కల్పించాల్సి న మోలిక సదుపాయాలను కల్పిస్తే జిల్లా వల్ల వచ్చిన అభివృద్ధిని మేము చేశామని అనడం శోచనీయమన్నారు. కేటీఆర్ తన భాషను మార్చుకోవాల్సి న అవసరం ఉందని వారి హయాంలో పేదల భూములను లాక్కొని పెద్దలు పంచి పెట్టారని ఆరోపించారు. మీ కార్యకర్తలను కాపాడుకోవడానికి ప్రభుత్వం పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. దళిత గిరిజనులకు చెందాల్సి న భూములు ఉన్నత వర్గాలకు చెందితే దానిని సరిదిద్దడం తప్పాఅని ఆది శ్రీనివాస్ ప్రశ్నిచారు. మొన్న కలెక్టర్ పై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఐఏఎస్ ల సంఘం స్పందిస్తే వాటికి కేటీఆర్ ఇప్పటివరకు సమాధానం చెప్పలేదన్నారు. ఆయన వాడుతున్న భాష వల్ల సిరిసిల్ల ప్రాంతం పరువు పోకుండా కాపాడాల్సి న బాధ్యత ఉందన్నారు. వాడు వీడు అంటే మేము కూడా వాడు వీడు అనాల్సి వస్తుందని రేవంత్ రెడ్డి తాత వరకు ఎందుకు కేటీఆర్ మొన్నటి ఎన్నికల్లో పిసిసి అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి మీ అయ్యను కుర్చీలో నుంచి దింపి ఫామ్ హౌస్ కి పరిమితం చేయడాన్ని మరిచిపోయావా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో విమర్శిస్తే మేము స్వాగతిస్తామని భూ తులు మాట్లాడితే మేము కూడా మాట్లాడతామని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలలో మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ ను వచ్చి సూచనలు సలహాలు ఇవ్వమంటే ఎందుకు రావడం లేదని ప్రశ్నిచారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వెలుముల స్వరూప తదితరులు పాల్గొన్నారు.




# పోలీస్ శాఖలో అంకితభావంతో విధులు నిర్వర్థించాలి :జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

*సిరిసిల్ల టౌన్ ప్రభాత వా ర్త*

పోలీస్ శాఖలు అంకితభావంతో క్రమశిక్షణతో విధులు నిర్వర్థించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాకు చేరుకున్న నూతన 125 సివిల్ ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ తో శనివారం సమావేశం నిర్వహించి విధులపై దిశ



నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు వ రా ట న్లా డ ు త ూ రా క్రమశిక్షణకు మారుపేరైన పోలీసు శాఖలో పూర్తి ని బ ద ద్ధ త తో,అంకితభావంతో,క్రమ శిక్షణతో విధులు నిర్వర్తిస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకారవలన్నారు.పోలీస్ శాఖ అనుసరిస్తున్న సాంకేతక పరిజ్ఞానం అందిపుచ్చుకోవలన్నారు. శరీరకంగా మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఎలాంటి సవాళ్లనైన ఎదుర్కొని నిలబడవచ్చాన్నారు.తొమ్మిది నెలల శిక్షణలో నేర్చుకున్న నూతన చట్టాలపై నిరంతరం పటనం చేస్తూ అన్ని చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.ఉన్నత అధికారుల ఆదేశాలను పాటిస్తూ తమకు కేటా యించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని,విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వం చూపిన,శాఖ పరమైన చర్యలు ఉంటాయని అన్నారు. విజిబుల్ పొలిసింగ్ లో భాగంగా అమలు చేస్తున్న విలేజ్ పోలీసింగ్ లో భాగంగా తమకు కేటాయించిన గ్రామాలపై పట్టు సాధించాలని అన్నారు. పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫంక్షనల్ వర్టీకల్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వర్తిచాలని తెలిపారు.ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బంది నాs బంది,పికెట్స్,విఐపి బందోబస్త్ డ్యూటీస్,వివిధ బందో బాస్త్ డ్యూటీలలో ,ప్రిసనర్,క్యాష్ ఎస్కార్ట్స్,లా అండ్ ఆర్డర్ విధులలో బాధ్యతా యుతంగా విధులు నిర్వర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, ఆర్.ఐ కు రమేష్, మధుకర్, ఆర్.ఎస్.ఐ శ్రవణ్

# ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహ సమావేశం

## - పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

హైదరాబాద్‌లోని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (గాంధీ భవన్)లో పట్టభద్రుల, ఉపాధ్యాయ మండలి ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి దీపక్ మున్షి నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు



శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కతో కలిసి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో పలువురు ఎమ్మెల్యేలు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం సంక్షేమం,అభివృద్ధి..

## 3 కోట్ల 21 లక్షలతో పలు రోడ్డు నిర్మాణ పనులకు

## శంకుస్థాపన.ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.

*తంగళ్ళపల్లి,నవంబర్ 30,ప్రభాతవార్త..*

మోలిక వసతుల కల్పన,సంక్షేమం,అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేస్తున్నదని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ హెచ్ పీ పెట్రోల్ పంపు నుంచి మండేపల్లి మల్లుపల్లె వరకు బీటీ రోడ్డుకు సీఆర్ ఆర్ నిధులు 2 కోట్ల 25 లక్షల రూపాయలు,అంకుశ పూర్ కు వెళ్లే ఆర్ బి రోడ్డు నుండి శ్రీనివాస వృద్ధా ఆశ్రమం వరకు రూ. 60 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణనికి నిధులు మంజూరు కాగా పనులకు ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి లు శనివారం శంకుస్థాపన చేశారు. అలాగే అంకుశ పూర్,ఇందిరానగర్ గ్రామాల మధ్య 36 లక్షల రూపాయలతో బ్యాలెన్స్ వర్క్ పనులు చేసిన బ్రిడ్జిని ప్రారంభించారు.అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్నదని తెలిపారు. ఇటీవల సీఆర్ఆర్ నిధులు రూ.18 కోట్లతో జిల్లాలోని పలు చోట్ల రోడ్లకు మంజూరు చేసి, పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు.ఈ ప్రాంత రైతన్నల,నేతన్నల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.జిల్లాలో ఉన్న 9, 10,11 ప్యాకేజీ కాల్వల కు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిని రేవంత్ రెడ్డి సమక్షంలో కోరగా సానుకూలంగా స్పందించారని ఆ దిశగా ముందుకు వెళ్తామని అన్నారు.గత ప్రభుత్వం అభివృద్ధి అని మాటలు చెప్పింది తప్ప ఎక్కడ కూడా ఆచరణలో అమలు చేయలేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం బడుగు,బలహీనపేద వర్గాల ప్రజల సంక్షేమానికి,అభ్యున్నతికి పాటుపడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,ఏం సి చైర్ పర్సన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి,వైస్ చైర్మన్ నేరెళ్ళ నరసింగం గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు టోనీ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తిరుపతిరెడ్డి,ఆరెపల్లి బాలు, పరుశరాములు,రాములు,శ్రీనివాస్ రెడ్డి,నాయకులు లింగాల భూపతి, పుర్మాని రాంలింగారెడ్డి,సంగీతం శ్రీనివాస్,గడ్డం నరసయ్య,సూర దేవరాజు,మునిగల రాజు,పెద్దూరు తిరుపతి,గుగ్గిల శ్రీకాంత్,వైద్య శివప్రసాద్,జూపల్లి రాజేశ్వరరావు,పొన్నం లక్ష్మణ్, మందాటి తిరుపతి యాదవ్, సత్తు శ్రీనివాస్ రెడ్డి,మోర రాజు,కటకం రాజు, కొత్త రవీందర్,గుగ్గిల భరత్,చోటు,ఎగుర్ల ప్రశాంత్,మోర లక్ష్మరాజం,మిరల శ్రీనివాస్ యాదవ్,సామల గణేష్,రెడ్డి పరశురాములు,జిల్లా మహిళా అధ్య క్షురాలు కాముని వనిత,మండల మహిళా అధ్యక్షురాలు హారిక రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



# 17 తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి

## - అదనపు జిల్లా కలెక్టర్ డి.వేణు

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం 17 తేమ శాతం రాగానే కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు పెద్దపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూర్, కొత్తపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం 17 రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్‌కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 100శాతం కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## పారమితలో టెడ్‌టాక్ శిక్షణా తరగతులు

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:

కరీంనగర్ పారమిత విద్యాసంస్థలు,జిల్లా విద్యాశాఖకు మధ్య జరిగిన అవగాహన ఒప్పందంను మేరకు ఈనెల 29, 30వ తేదీలలో కరీంనగర్ జిల్లా లోని 14 మండలాల నుంచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైన 40 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కొత్తపల్లి మండలం పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఉచిత వసతితో కూడిన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పారమిత పాఠశాలల అధినేత డాక్టర్ ఇ.ప్రసాదరావు, టెడ్‌ఎడ్ క్యురేటర్ హన్మంతరావు లు అంతర్జాతీయ వేదికలలో మాట్లాడడానికి కావల్సిన మెళుకువలను విద్యార్థులకు తెలియజేశారు.నలభై మంది విద్యార్థులు డిసెంబర్ 9వ తేదీన జరిగే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు..జిల్లాస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన 20 మంది విద్యార్థులను ఎంపిక చేసుకుని వారికి వివిధ అంశాలపై తర్ఫీదును ఇచ్చి వారిని వచ్చే 2 సంవత్సరాలలో అంతర్జాతీయ టెడ్ వేదికపై ప్రసంగింప చేయడం జరుగుతుందని టెడ్‌ఎడ్ క్యురేటర్ హన్మంతరావు తెలిపారు.




## సభ లో మంత్రిని నిలదీసిన మహిళా రైతు

చిగురుమామిడి, ప్రభాత వార్త

చిగురుమామిడి మండల కేంద్రం లో శుక్రవారం రోజున అంగన్ వాడీ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన శుక్రవారం సభకు ముఖ్య అతిథులు గా రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ ఆరు గ్యారంటీలు పక్కాగా అమలు చేస్తున్నామని, గృహ విద్యుత్ వినియోగం సబ్సిడీ 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తున్నామని, గ్యాస్ సబ్సిడీ కూడా బాంక్ ఖాతాల్లో జమచేస్తున్నాని, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం చాలా ఉపయోగకరంగా ఉన్నదని త్వరలోనే రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్య కూడా పెంచుతున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు రెండు లక్షల లోపు రుణ మాఫీ అయిందని మిగిలిన రెండు లక్షల పైన ఉన్న రుణ మాఫీ కూడా త్వరలోనే మాఫీ చేస్తామని మంత్రి అనే లోపే మండల కేంద్రానికి చెందిన ఓ మహిళా రైతు మంత్రిని నిండు సభలో నిలదీసింది. ఇప్పటి వరకు రైతు బంధు ఇవ్వలేదని, పూర్తి స్థాయిలో రైతు రుణ మాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేసింది. అవసరమైన పథకాలను ఆలస్యం చేయకుండా తొందరగా అమలు చేయాలని మంత్రిని అడిగింది. మంత్రి మాట్లాడుతూ ఇచ్చిన పథకాల గురించి మాట్లాడడం లేదని, ఇవ్వని పథకాల గురించే మాట్లాడుతున్నారని అన్నారు. అయినా హామీ ఇచ్చిన ప్రకారంగా అన్ని పనులు చేసి తీరుతామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.



## ధ్యానం వల్ల ఏకాగ్రత, జ్ఞాన శక్తి పెరుగుతుంది.

### శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి

తిమ్మాపూర్, ప్రభాత వార్త :

తిమ్మాపూర్ మండలం లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో పిరమిడ్ ధ్యాన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ పిరమిడ్ ధ్యానం వల్ల యువకులకు పెద్దలకు చాలా ఉపయోగాలు ఉన్నాయని, ధీని వల్ల ఏకగ్రత జ్ఞానశక్తిని పెంపొందించుకోవడమే కాదు అనారోగ్య రుక్మతలు దూరం చేస్కోవచ్చని తెలిపారు. ప్రిన్సిపాల్ డా. జి. వెంకటేశ్వర్లు ఉపన్యాసం ఇస్తు యోగా, ధ్యానం వృద్ధులకే కాకుండా విద్యార్థులకు సానుకూల ఆలోచన, వ్యక్తిత్వ వికాసం పెంపొందిస్తుందని అన్నారు .అనంతరమ్ ధ్యాన గురువు బ్రహ్మశ్రీ ప్రత్యూజీ వద్దశిక్షణ పొందిన ధ్యాన శిక్షకుడు కె.హరీష్ కుమార్ ,మెడిటేషన్ మాస్టర్ విద్యార్థులకు 3 గంటల సమయం తీసుకొని విద్యార్థులకు పిరమిడ్ క్లాస్ తీసుకున్నారు. ధ్యానం వల్ల బిపి,షుగర్,అస్తమ మొదలగు అనారోగ్యల నిర్మూలనకు చాలా ఉపయోగపడుతుంది అని తెలిపారు.విద్యార్థులు ప్రతిరోజు కానిసం 15 నిమిషాలైనా ధ్యానమును 41 రోజులు చేసినట్లైతే కంటిచూపు కూడా మెరుగుపరుచునని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జాతీయ సేవాపథకం కార్యక్రమ అధికారి మధు ఒంటేల, విభాగాధిపతి అంచూరి నాగరాజు,డా.డి.సతీష్ కుమార్, పాలనాధికారి పొరువెల్ల రామారావు, మీడియా ఇంచార్జి గొంటి రమేష్ ,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## జిల్లాకు 349 మంది కానిస్టేబుల్స్ కేటాయింపు

కరీంనగర్ క్రైమ్,ప్రభాత వార్త:

పోలీసు ఉద్యోగాలకు ఎంపికై శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుల్స్ రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు కేటాయించబడ్డారు. అందులో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కి 349 మంది కేటాయించబడి,విధుల్లో చేరడానికి జిల్లాకు చేరుకున్నారు.. సివిల్ కానిస్టేబుళ్లు పురుషులు150 మంది, మహిళలు 86 కాగా , ఏఆర్ కానిస్టేబుళ్లు పురుషులు 95 మంది మహిళలు 18 మంది ఉన్నారు. శనివారం కరీంనగర్ కమిషనరేట్ పరేడ్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారిని ఉద్దేశించి పోలీస్ కమిషనర్ మాట్లాడారు. ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాలన్నీ విధుల్లో చేరాక ఆచరించాలని తెలియని విషయాలని సీనియర్ల ద్వారా నేర్చుకోవాలన్నారు. నేర్చుకునే అంశాలే రాబోయే 30 సంవత్సరాల సర్వీస్ లో ఉపయోగపడతాయన్నారు. పోలీస్ ఉద్యోగం పోలీస్ యూనిఫామ్ కోసం ఎంత కష్టపడ్డారో , ధరించాక అంతే బాధ్యతగా వ్యవహరించాలన్నారు. నిజాయితీగా, నిస్పక్షపాతంగా విధులు నిర్వహించాలన్నారు.. శనివారం సాయంత్రంలోగా విధిగా కేటాయించబడిన పోలీస్ స్టేషన్లలో విధుల్లో చేరాలని ఆదేశించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ ,ఏవో మునిరామయ్య ,ఏసీపీ లు శ్రీనివాస్ , విజయకుమార్ ఆర్ ఐలు రజినీకాంత్ , జానీమియా , కుమారస్వామి , శ్రీధర్ రెడ్డి లు, మినిస్టీరియల్ సూపరింటెండెంట్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరుబాటకు సిద్ధమైన బిజెపి

### డిసెంబర్ 2 నుండి ప్రజల్లోకి వెళ్లే విధంగా కార్యక్రమాలు...

### ప్రోగ్రాం కోఆర్డినేటర్ మహి పాల్ రెడ్డి..

మానకొండూర్,ప్రభాతవార్త :

కాంగ్రెస్ ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 నెలల కాలం కావస్తున్న ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేదని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ పోరుబాటకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు బిజెపి కిషన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేద మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం కరీంనగర్, మానకొండూర్ నియోజకవర్గాల బిజెపి ముఖ్య నేతల సమావేశం నియోజకవర్గ కేంద్రాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మానకొండూరు నియోజకవర్గం సమావేశానికి హాజరైన బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ కరివేద మహిపాల్ రెడ్డి , జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి లు, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ లు మాట్లాడుతూ అడ్డగోలు హామీలతో, 100 రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ప్రజలను నమ్మించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్న ఏ ఒక్క హామీ ని సక్రమంగా పూర్తి చేయలేక పోయిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ప్రజల్లో తీవ్ర అసహనం , వ్యతిరేకత ఏర్పడిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాన్ని, వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టడానికి బిజెపి డిసెంబర్ 2 నుండి పోరుబాటకు సిద్ధమవుతుందని, నియోజకవర్గ వ్యాప్తంగా వాహన ర్యాలీలు నిర్వహించి, అనంతరం నియోజకవర్గ కేంద్రంలో బహిరంగ సభలు చేపట్టనున్నట్లు తెలిపారు. మానకొండూరు బహిరంగ సభ డిసెంబర్ ఐదో తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. మానకొండూరు నియోజకవర్గంలో జరిగిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి, జిల్లా అధికార ప్రతినిధి, ప్రోగ్రాం కోకన్వీనర్ అలివేలు సమ్మిరెడ్డి , స్టేట్ కౌన్సిల్ మెంబర్ దండు కొమరయ్య, మండల అధ్యక్షులు, కొలిపాక రాజు, శంకర్, అనిల్, గడ్డం అరుణ్, తిరుపతి రెడ్డి, సొన్నాకుల శీను, తిరుపతి , గుగ్గిలపు క్రిరమేష్, ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి , కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్, దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు సోమిడి వేణు , జిల్లా అధికార ప్రతినిధులు సిద్ది సంపత్, ఎడమ సత్యనారాయణ రెడ్డి, బల్బీర్ సింగ్, అవదుర్తి శ్రీనివాస్, రతన్, నరహరి లక్ష్మారెడ్డి, అనిల్, బాలు, రమేష్ పటేల్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన

చిగురుమామిడి, ప్రభాత వార్త

హార్వెస్ట్ మినిస్ట్రీస్ ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హోప్ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామం లో శుక్రవారం రోజున నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 500 వందల మందికి ఉచితంగా ఎటువంటి డాక్టర్ కన్సల్టేషన్ ఫీజు లేకుండా రక్త పరీక్షలు, బిపి , షుగర్, ఎక్స్ రే, ఈ సి జి, కంటి పరీక్షలు, దంత పరీక్షలతో బాటు దాదాపు 70మంది పేషెంట్లకు కంటి అద్దాలు పరీక్షల అనంతరం పంపిణీ చేసి అందరికీ ఉచితంగా మందులు కూడా అందజేయడం చేయడం జరిగిందని మెడికల్ క్యాంపు నిర్వాహకులు కొయ్యడ ఆశీర్వాదం, జంగా జయరాజు గార్లు తెలిపారు. ఈ క్యాంపులో హార్వెస్ట్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డా రాయపాటి కాలేబు, వైద్యులు భారత్,మణి వర్మ, కరిష్మా , మనోజ్ఞ , శ్రీధర్, ఇతర వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతం లోని ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలన్నది మా సంస్థ లక్ష్యం అని నిర్వాహకులు తెలిపారు. సంస్థ నిర్వాహకులను గ్రామస్తులు ఈ సందర్భంగా అభినందించారు.




## నేడు సుందరగిరి, నవాబుపేట గ్రామాల్లో మెగా పశు వైద్య శిబిరం

చిగురుమామిడి, ప్రభాత వార్త

చిగురుమామిడి మండలం లోని సుందరగిరి, నవాబుపేట గ్రామాలకు చెందిన రైతుల కోసం ఉదయం 8:00 గంటలకు కోరుట్ల వెటర్నరీ కాలేజీ వారి ఆధ్వర్యంలో ఆదివారం రోజున మెగా పశు వైద్య శిబిరం నిర్వహించటం జరుగుతుందని చిగురుమామిడి వెటర్నరీ పశు వైద్యాధికారి విజయ్ భాస్కర్ తెలిపారు. వీరు మాట్లాడుతూ ఈ శిబిరం ద్వారా మీ పశువులకు అనగా ఆవులు , గేదెలు, దూడలు, ఎద్దులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు అందించబడతాయని, ముఖ్యంగా గర్భకోశ (గైనకాలజీ) సమస్యలు, శస్త్రచికిత్సలు సాధారణ అనారోగ్య సమస్యలు జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ ఎస్ )లో భాగంగా నిర్వహించే ఈ పశు వైద్య శిబిరం లో కోరుట్ల వెటర్నరీ కళాశాల నుంచి 20 మంది నిపుణులు ఈ శిబిరంలో పాల్గొని, మీ పశువులకు అత్యుత్తమ వైద్య సేవలను అందించి, మందులు మినరల్ మిక్చర్ ఉచితంగా అందిస్తారని అన్నారు. పశు సంరక్షణ కోసం అవసరమైన సలహాలు సూచనలు కూడా అందిస్తారు. మీ పశువుల ఆరోగ్యం మెరుగుపరచడానికి ఉత్పాదకత పెంచడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని చిగురుమామిడి పశు వైద్యాధికారి డా : విజయ్ భాస్కర్ కోరుతున్నారు.

## చందుర్తిలో రైతు పండుగ సంబరాలు

చందుర్తి నవంబర్ 30 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన నేపథ్యంలో చందుర్తి మండల కేంద్రంలో రైతు వేదికలో శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు పండుగ సంబరాలు జరిపారు, మండల వ్యవసాయ అధికారి దుగ్గరాజు ఆధ్వర్యంలో రైతు పండుగ కార్యక్రమాలు నిర్వహించారు, మహబూబ్ నగర్ జిల్లా నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని రైతులు వీక్షించారు, రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు, రైతు రుణమాఫీ సమాచారాన్ని రైతు వేదికలో ప్రదర్శించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, సింగల్ విండో వైస్ చైర్మన్ పుల్కం మోహన్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం నాయకులు గొట్టే ప్రభాకర్, పులి సత్యం, రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు, రైతు పండుగ సంబరాల కార్యక్రమంలో రైతుల కంటే ఎక్కువగా కాంగ్రెస్ నాయకులే కనిపించారు.

## సిఎం, ప్రభుత్వ విప్ చిత్ర పటాలకు పాలాభిషేకం

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో సబ్ స్టేషన్ మంజూరు చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ వేములవాడ రూరల్‌మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్ర పటాలకు శనివారం పాలాభిషేక ం చేసి, గ్రామంలో సంబురాలను నిర్వహించారు. నూకలమర్రి గ్రామంలో 2కోట్ల 33లక్షల 72వేల రూపాయలతో 33/11కెవి సబ్ స్టేషన్‌ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంజూరు చేశారని, సబ్ స్టేషన్ మంజూరు పట్ల గ్రామస్తులు, రైతుల పక్షాన ఆయన హర్షం తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మాజీ ఎంపిపి రంగు వెంకటేష్, మాజీ ఎంపిటిసి శంకరవ్వ, రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు పాలకుర్తి పరశురాం, వంగపల్లి మల్లేశం, రోమాల ప్రవీణ్, రాజు, సంజీవ్, సంపత్, మల్లయ్య, శంకరయ్య, రణదీర్ తదితరులున్నారు.

## హాస్పిటల్‌లో శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

బీర్‌పూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఆడెపు రవి చిన్న కూతురుని పాప జన్మించగా వారిని జగిత్యాల ప్రైవేట్ హాస్పిటల్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఆడపిల్ల అంటే మహాలక్ష్మి అని రవికి సంతోషంతో శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు ఎయిడ్స్ నివారణ ర్యాలీ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఆదివారం డిసెంబర్ ఒకటవ తేదీ నాడు జరిగే ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఐడివోసి కార్యాలయం నుండి తహశీల్ చౌరస్తా వరకు జరిగే బృహత్తరమైన ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా నర్సింగ్ కాలేజీ విద్యార్థులను మెడికల్ కాలేజీ విద్యార్థులను ప్రజలను స్వచ్ఛందంగా పాల్గొనవలసిందిగా స్థానిక ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.కె.ప్రమోద్‌కుమార్,జిల్లా ఎయిడ్స్ అండ్ లెప్రోసీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్,సిబ్బంది పాల్గొన్నారు.

## రైతు పండుగ వేడుకల్లో అధిక సంఖ్యలో రైతులు

కొనరావుపేట, ప్రభాతవార్త.

కొనరావుపేట మండలంలోని నిజాంబాద్ గ్రామంలో గల వేదికల్లో శనివారం నిర్వహించిన రైతు పండుగ వేడుకలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారని ఎంఎఓ తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా నుంచి సిఎం రేవంత్ రెడ్డి సన్న వడ్ల బోనస్, రైతు రుణ మాఫీపై మాట్లాడిన ప్రసంగాన్ని రైతులు ఈ సందర్భంగా వీక్షించారు. రైతన్న కళ్లల్లో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని, అందుకే గతంలో ఎన్నడూ లేని విధంగా రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేయడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లించడం జరుగుతుందని ఈ సందర్భంగా సిఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిజాంబాద్ రైతులు, నూతనంగా ఎన్నికైన గ్రామ ఎఎంసి చైర్మన్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతం

ప్రభాత వార్త కోనరావు పేట,

కోనరావుపేట మండలంలో శనివారం పాఠశాలల బంద్ విజయవంతం అయిందని ఏ ఐ ఎస్ ఎఫ్ మండల కన్వీనర్ జస్వంత్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, వసతి గృహాల్లో వరుసగా జరుగుతున్న ఫుడ్ పాయిజన్ ఘటనలను నిరసిస్తూ ప్రభుత్వ పాఠశాలలు బంద్ కార్యక్రమాన్ని నిర్వహించామని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా 50 మంది విద్యార్థులు చనిపోవడం జరిగిందని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ఆ దిశగా చర్యలు చేపట్టాలని అన్నారు. మండల కో కన్వీనర్ మల్లికార్జున్,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏంజేపీ గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

గొల్లపల్లి, ప్రభాతవార్త:

గొల్లపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పెగడపెల్లి ఏంజెపి గురుకుల పాఠశాల ను జిల్లా అదనపు కలెక్టర్ గౌతం రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల లోని విద్యార్తిని లు చదువుకునే తరగతి గదులు, నిద్రించే గదులు, మరుగుదొడ్లు, వంటశాల, తాగునీటి ప్లాంట్లు తదితరాలను పరిశీలించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిల హాజరు పట్టికను పరిశీలించారు సమయానికి సిలబస్ పూర్తి చేస్తున్నారా అని ప్రిన్సిపల్ సుస్మిత ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.చక్కని పారిశుధ్యం నిర్వహించి విద్యార్థులు రోగాల బారిన పడకుండా తగిన చర్యలు తీసుకోవాలని పాఠశాల ఆవరణలో నీరు చేరి దోమ లు పెరగకుండా చూడాలన్నారు.వంట గదులను పరిశుభ్రంగా ఉంచుతూ ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మంచినీటి ప్లాంట్లను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ కలుషితం కాని తాగునీటిని అందించాలన్నారు. జిల్లా లోని ఎంజేపి గురుకుల పాఠశాల విద్యార్థులకు వాటర్ గీజర్ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు.సకాలంలో సిలబస్ పూర్తి చేసి ప్రతి విద్యార్థినిల పై ప్రత్యేకంగా దృష్టి సారించి అత్యుత్తమ ఫలితాలు సాధించేలా కృషి చెయ్యాలని ప్రిన్సిపల్‌కు సూచించారు. ఎంపీ డివో సామ రాంరెడ్డి,పంచాయతి కార్యదర్శి మధుసూదన్, ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు

## అక్రమ నిర్మాణాలపై తహశీల్దార్ కు ఫిర్యాదు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలను తొలగించాలని విశ్వహిందూ పరిషత్ ,బజరంగ్దళ్ మండల శాఖ ల ఆధ్వర్యంలో తాహసిల్దార్ కు వినతి పత్రం అందించారు. గ్రామం లోని 534 స నెం లో ఒక వర్గానికి చెందిన కొంతమంది ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా ఇళ్లు,మసీదు నిర్మిస్తున్నారని అట్టి నిర్మాణాలను తొలగించాలని తహశీల్దార్ కు అందించిన వినతి పత్రం లో కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా గోరక్ష ప్రముఖ ఆడెపు నరేష్, విశ్వహిందు పరిషత్,భజరంగ్ దళ్ మండల అధ్యక్షులు కుంభాకర్ అరుణ్, ఎనగందుల రమేష్, మండల గోరక్ష ప్రముఖ జంగిలి సత్యం , దడిగోపుల అశోక్, బిజెపి నాయకులు ముత్యాల స్వామి, బండారి నరేష్, శివాజీ, తదితరులు పాల్గొన్నారు

## గల్ఫ్ లో మరణించిన కార్మికుల కుటుంబాలకు ప్రభుత్వం చేయూత

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో జగిత్యాల రూరల్ మండలానికి చెందిన బాలపల్లి బైరా రంజిత్ కుమార్ లక్ష్మీపూర్ బాధ అంజయ్య హబ్సిపూర్ వంగా సురేష్ వెల్దుర్తి లింగంపల్లి లక్ష్మి పొలాస మొహమద్ ముక్టర్ హుస్సేన్ గల్ఫ్ కార్మికులు గల్ఫ్ లో మరణించగా వారి కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున 25లక్షల రూపాయల విలువగల ప్రొసీడింగ్ కాపీలను భాధిత కుటుంబ సభ్యులకు శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సంక్షేమంపై రేవంత్ రెడ్డి సర్కార్ ప్రత్యేక దృష్టి సారించి ఉపాధి నిమిత్తం గల్ఫ్ కి వెళ్లి ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల పరిహారం ఇవ్వడం వారి కుటుంబాలకి అండగా ఉండడం చాలా గొప్ప కార్యక్రమం అని ఏడు గల్ఫ్ దేశాలలో మరణించిన గల్ఫ్ కార్మికులు ఆరు నెలల వ్యవధిలో దరఖాస్తు చేసుకోవడంతో ఐదు లక్షలు పరిహారం వారికి అందిందని గత దశాబ్ద కాలం నుండి గల్ఫ్ సంఘాల విశి సంఘాలు విశి పాలసి కోసం అనేక మార్లు వినతి సమర్పించారు ముఖ్యమంత్రి గల్ఫ్ కార్మికుల భాధలను అర్థం చేసుకొని 5 లక్షలు అందజేయటం వల్ల వారి కుటుంబాలు ఆర్థికంగా భరోసా ఇవ్వడం అంతే కాకుండా గురుకుల పాఠశాలలో కళాశాలలో గల్ఫ్ కార్మికుల కుటుంబాల పిల్లలకు ప్రాధాన్యంతో పాటు ప్రజా భవన్ లో విశి సెల్ ఏర్పాటు చేసి గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని గత ప్రభుత్వం 4 ఏండ్ల లో 16 వేల కోట్లు రుణ మాఫీ చేస్తే నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో ఏకకాలం లో 18 వేల కోట్లు రుణ విముక్తి చేయటం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్ రావు మాజీ జెడ్పిటిసి ఎల్లారెడ్డి నాయకులు బాల ముకుందం గడ్డం నారాయణరెడ్డి చెరుకు జాన్ చిర్ర నరేష్ రాజేశ్వర్ రెడ్డి ప్రకాష్ రవీందర్రావు గుంటి రవి శ్రీనివాసరావు శాంతపు రావు జైరాం సురేష్ వెంకటేష్ రాజు మోహన్ రెడ్డి సునీల్ తదితరులు పాల్గొన్నారు

## సహకార సంఘంలో రైతుల పండుగ..

తంగళ్ళపల్లి,నవంబర్ 30,ప్రభాతవార్త

.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతుల పండుగ కార్యక్రమాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ప్యాక్స్ చైర్మన్ బండి దేవదాసు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలను రైతులకు క్షేత్రస్థాయిలో అందజేస్తూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని

## మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రైతు పండుగ సంబరాలు

వెల్గటూర్, ప్రభాతవార్త, నవంబర్ 30:



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాయంలో వ్యవసాయ రైతులకు అనేక రకాల సంక్షేమ ఫలాలు అందిస్తున్నారని, రైతుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్ల ఎంతో ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారని మార్కెట్ కమిటీ చైర్మన్ గుండాటి గోపిక తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన రైతు పండుగ సంబరాల్లో భాగంగా శనివారం వెల్గటూర్ మండల కేంద్రంలో మార్కెట్ కమిటీ ఆవరణలో రైతు పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ రైతు ప్రభుత్వం అని, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, వరి ధాన్యానికి రూ.500 బోనస్, మద్దతు ధరలతో పంటల కొనుగోలు రైతు సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. రైతుల కోసం ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ ఫలాల పట్ల రైతులు ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపికజితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, ఎండపల్లి సహకార సంఘం చైర్మన్ రామ్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు పోలోజు శ్రీనివాస్, జూపాక ప్రవీణ్, మాజీ ఉపసర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, పుదారి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లైవ్ టెలి కాన్ఫరెన్స్ ను అధికారులు, రైతులు, నాయకులు వీక్షించారు.

## పదవి విరమణ సందర్భంగా ఘన సన్మానం

గొల్లపల్లి,ప్రభాతవార్త:

గొల్లపల్లి మండల పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ రావుల ప్రభాకర్ రావు పదవి విరమణ పొందిన సందర్భంగా అధికారులు,మాజీ ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయతీరాజ్ సూపరిండెంట్ ఇంజనీర్ కరీంనగర్, జగిత్యాల జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్ ఎండి అబ్దుల్ రెహమాన్ ఇతర అధికారులు హాజరయ్యారు.వారు మాట్లాడుతూ విధినిర్వహణలో అంకితభావంతో పని చేసి గొల్లపల్లి మండలం లో పదవీ విరమణ చెయ్యడం గొప్ప విషయమన్నారు.ఉద్యోగులకుపని చేస్తున్న సమయం లో చేసిన సేవలే గుర్తింపునిస్తాయనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ సి హెచ్ అశ్విన్ కుమార్,ఎంపిడిఓ సామ రాంరెడ్డి,ఎంపీఓ సురేష్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు,నేరెళ్ల గంగారెడ్డి, మల్లారెడ్డి, దావ సత్తయ్య ,ఎరవేని రమేష్, అలిశెట్టి రవీందర్, హనుమంత రెడ్డి, రాగం శంకరయ్య, పెంచాల తిరుపతి, సిద్ధంకి మల్లారెడ్డి, రవీందర్,మాజీ ఎంపీటీసీ లు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు పెగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పెగడపల్లి, ప్రభాతవార్త:

నేడు పెగడపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ఎం. సులోచన తెలిపారు. మండలంలోని ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, మోడల్ స్కూల్ నుండి వ్యాసరచన పోటీల్లో పాల్గొనేందుకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులను అధిక సంఖ్యలో పంపించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల విద్యాధికారి సులోచన కోరారు. పోటీలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఉదయం 10 గంటల వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెగడపల్లి యందు హాజరు కావాలన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు అందజేత

తంగళ్ళపల్లి,నవంబర్ 30,ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం బద్దనపల్లి,ఇందిరమ్మ కాలనీ గ్రామాలలో వున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఫ్యూజన్ ఫైనాన్స్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా బ్యాగులు అందజేశారు.ఈ సందర్భంగా ఫ్యూజన్ ఫైనాన్స్ నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఎంఈఓ రాజు,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గుగ్గిల మమత,స్కూల్ హెచ్ఎం లు శంకర్ నారాయణ, విజయలక్ష్మి,దేవదాస్,మాజీ ఎంపిటిసి సిలువేరి ప్రసూన నరసయ్య, ఫ్యూజన్ ఫైనాన్స్ హెడ్ జ్ఞానేశ్వర్ రావు,బ్రాంచ్ మేనేజర్ అనిల్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధానోపాధ్యాయుడు చంద్రమోళి ఉద్యోగ విరమణ

**మానకొండూర్, ప్రభాతవార్త.:**

మానకొండూర్ మండల పరిధిలోని వెల్ది గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో (ఎస్సీ), పాఠశాల వార్షికోత్సవం, ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన కోహెడ చంద్రమోళి ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులు ఆట,పాటలు నృత్యాలతో అలరించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయుడు కోహెడ చంద్ర మోళి ఉమా రాణికి దంపతులకు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భ ంగా గ్రామ మాజీ సర్పంచ్ రుద్రవరం లక్ష్మీ సాయికుమార్ మాట్లాడుతూ.. పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుడు కోహెడ చంద్రమోళి గ్రామంలో 12 సంవత్సరాలుగా పనిచేస్తూ ఎంతోమంది విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మంచి విద్యను అందించి విద్యార్థుల తల్లిదండ్రుల మన్ననలను పొందారని కొనియాడారు. కోహెడ చంద్రమోళి ఉద్యోగ పదవీ విరమణ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు 40 మందికి స్టీల్ వాటర్ బాటిలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రుద్రవరం లక్ష్మి సాయికుమార్,ఎస్జిటి రాష్ట్ర అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి,మండల నోడల్ ఆఫీసర్ డి. శ్రీనివాస్, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జావిద్, మండల శాఖ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి,రామ్మోహన్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానో పాధ్యా యులు సెలస్టినా, ఉపాధ్యాయులు సల్మా ఖాతున్, తిరుపతి రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కొసనం మమత, విద్యార్థుల తల్లిదండ్రులు రాజు, సాయి,సందీప్, సౌజన్య,సంపత్, సుమన్, సుధీర్, జి.సుమన్, రమేష్, విద్యార్థులు, తల్లిదండ్రులు, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ముగిసిన రైతు పండుగ........

**తిమ్మాపూర్, ప్రభాత వార్త**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తికావస్తున్న తరుణంలో పాలమూరులో రైతులపండుగ ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు మూడురోజులపాటు నిర్వహిస్తున్నారు. రైతులు వారి జీవన విధానం, టెక్నాలజీను ఉపయోగించి మరింతగా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు చేసిన అవగాహన కార్యక్రమములు నిర్వహించారు. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన సభలో సీఎం రేవంత్‌రెడి పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ప్రసంగాన్ని రైతు పండుగ ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిమ్మాపూర్ రైతు వేదికలో వీక్షించారు. అంతకు ముందు పండగ వాతావరణంలో బంతిపూలు, కొబ్బరి, మామిడి తోరణలు మరియు రంగవల్లులతో ఏర్పాట్లు చేయడం జరిగింది. కార్యక్రమంలో తిమ్మాపూర్ మండలంలోని అన్నీ గ్రామాల రైతులతోపాటు ముఖ్య అధికారిగా కరీంనగ కలెక్టర్ పమేల సత్పతి, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా ఉద్యాన అధికారి శ్రీనివాసరావు, సహాయ వ్యవసాయ సంచాలకులు, మానకొండూర్ డివిజన్ నరెడ్ల శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి సురేందర్, రమ్యశ్రీ, మానకొండూర్ డివిజన్ టెక్నికల్ ఏవో రవళి, మానకొండూర్, డివిజన్ ఉద్యాన అధికారి, అశోక్, ఫిషరీస్ ఫీల్డ్ ఆఫీసర్, గోపాల్, ఫిషరీస్ ఫీల్డ్ మాన్, తిమ్మాపూర్ మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పున్నం చందర్, ప్రవీణ్, శ్రీమతి శ్రావణి, అర్చన, భావనపాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

## మండల విద్యాధికారి వి పావని

**చిగురుమామిడి, ప్రభాత వార్త**

మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని మండల విద్యాధికారి వి పావని కోరారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని శుక్రవారం రోజున పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ వంట చేసే ప్రదేశం లో పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చూడాలని, మధ్యాహ్న భోజనం వండేటప్పుడు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, పాత్రాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. మధ్యాహ్న భోజనం విషయంలో నాణ్యత పాటించాలని, విద్యా శాఖ ఆధ్వర్యంలో నిరంతరం తనిఖీలు ఉంటాయాని, మండలం లోని దాదాపు అన్ని పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం తయారు తీరును పరిశీలించినట్లు వారు తెలిపారు. నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని, నిబంధనలు ప్రకారం పాఠశాల కు వచ్చే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు రబియా బస్రి, పాఠశాల ఉపాధ్యాయులు, సి ఆర్ పి తదితరులు పాల్గొన్నారు.



# గోవిందాద్రి గోశాలలో వైభవంగా కార్తీక దీపోత్సవం

## ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్**

చరిత్రకు నిలయమైన వరంగల్ నగరంలో ప్రముఖ ప్రసిద్ధిగాంచిన గోవిందాద్రి కొండ పై స్వయంభువుగా వెలిసిన శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. కార్తీకమాసం చివరి శనివారం కావడంతో గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులను ఆలయ ప్రక్కన గల గోవిందాద్రి గోశాలలో అనంత కోటి దీపోత్సవం తో పాటు జ్వాలాతోరణం ప్రత్యేక పూజా కార్యక్రమాలు గోవిందాద్రి గోశాల వ్యవస్థాపకులు శ్రీ వరయోగుల లక్ష్మణస్వామి గోవిందరాజస్వామి ప్రధానార్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి





ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా వరంగల్ మండల మహమ్మద్ ఇక్బాల్ ఏసిపి నందిరాం నాయక్ తో పాటు ఇంతే జార్గంజ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ సుకుర్ లు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ అర్చకులు తనుగుల రత్నాకర్ వరియోగుల ప్రసాద్, వరయోగుల మురళీకృష్ణ తో పాటు స్థానిక నాయకులు రాష్ట్ర పిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్.. మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ బాబు, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ భాషపాక సదానందం తోపాటు మహిళలు ధనలక్ష్మి. శ్రీదేవి బల్సుకూరి వాణి గూడ శారద. కొమ్ము అమర్. ఇనుగాల శరత్.. దౌడు నాగరాజు లతోపాటు పెద్ద ఎత్తున మహిళా మనులు విచ్చేసి అనంత కోటి దీపోత్సవంలో వారి స్వహస్తాలతో దీపాలను వెలిగించారు. అనంతరం శ్రీ గోవిందాద్రి గోశాల వ్యవస్థాపకులు వరియోగుల లక్ష్మణస్వామి గోవిందరాజు స్వామి ప్రధానార్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి ముఖ్య అతిథులకు శాలువులతో ఘనంగా సన్మానించారు.

# పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భద్రత కల్పించండి

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్**

గ్రేటర్ వరంగల్ నగరం ములుగురోడ్డు కూడలి వద్ద గల సర్వే నంబర్ లు 712, 713లల్లో 25102024 తేదీన త్రవ్వకాల్లో పెద్దమ్మ తల్లి అమ్మవారి విగ్రహం బయట పడిన విషయం అందరికీ తెలిసిందే. ఈ సందర్భంగా మూలవిరాట్ రక్షణ, దేవాలయ నిర్మాణం కోసం హనుమకొండ జిల్లా ములుగు రోడ్డు పారిశ్రామిక ప్రాంతమైన 712,713 సర్వే నెంబర్లో త్రవ్వకాల్లో బయట పడ్డ అమ్మవారి(పెద్దమ్మతల్లి)మూలవిరాట్ కు రక్షణగా ఒక గద్దెను ఏర్పాటు చేసి 10 10లో ఒక రక్షణ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. తెలంగాణ లో ఇప్పటికే దేవతామూర్తుల ధ్వంసం, దేవాలయాలపై జరుగుతున్న దాడులు అన్నీ పరిశీలనలోకి తీసుకుని అక్కడ ఎటువంటి లా ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా సంబందిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో పాటు తగిన భద్రత కల్పించాలని ముఖ్యంగా అమ్మవారు స్వయంభుగా వెలసిన చోటే ఆలయ నిర్మాణం చేయుటకు అనుమతులకు గాను పెద్దమ్మ తల్లి ఆలయ సంరక్షణ సమితి, హిందూ ఆలయ సంరక్షణ సమితి అధ్యక్షులు మార్క సునీల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే నిర్మాణ అనుమతుల కోసం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయంలో కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హన్మకొండ కిష్టయ్య, కండె నర్సయ్య ఈసంపెల్లి రాజు,పిట్ట రవి,బొల్లం కుమార్ ఇంకా పెద్దమ్మ గడ్డ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాల పై యాత్ర కార్యక్రమం జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్

**ప్రభాత వార్త పోచమ్మ మైదాన్ కార్పొరేషన్**

రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాల పై భారతీయ జనతా పార్టీ చేపట్టబోతున్న యాత్ర కార్యక్రమంపై సత్యం కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ స్థాయి వర్క్ షాప్ లో పాల్గొన్న బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. వరంగల్ తూర్పు నియోజకవర్గ స్థాయిలో యాత్ర ప్రాముఖ్ తాబెటి వెంకట్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాల పై భారతీయ జనతా పార్టీ చేపట్టబోతున్న యాత్ర కార్యక్రమం పై నిర్వహించిన నియోజకవర్గ స్థాయి వర్క్ షాప్ లో పాల్గొన్న జిల్లా పాదయాత్ర ప్రాముఖ్ రత్నం సతీష్ షా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ డిసెంబర్ 1వ తేదీ నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ నిర్వహించబోయే యాత్ర కార్యక్రమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై చార్జిషీట్ తయారు చేయాలని తెలియజేశారు. అలాగే ప్రతి డివిజన్ లో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతో యువ మోర్చా, బిజెపి నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించాలని తెలియజేశారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, వన్నాల వెంకటరమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకల రఘునరెడ్డి, జిల్లా కార్యదర్శి గోకె వెంకటేష్ , మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కాసు శిల్ప, నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

